జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 173 విశాఖపట్నం | బుధవారం 22 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## దేశం ఏదైనా కష్టాల్లో ఉంటే మానవత్వంతో...

# సాయం చేయడమే భారత విధానం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 :ప్రపంచమంతా ఒకటే కుటుంబమని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇతరులకు సాయం చేసేవారు నిస్వార్థులని, ఇది వ్యక్తులకే కాకుండా దేశాలకు కూడా వర్తిస్తుందని చెప్పారు. అనేక సంవత్సరాలుగా భారత్ నిస్వార్థంగా సాయం చేస్తూ మంచి పేరు తెచ్చుకుందని చెప్పారు. దేశం ఏదైనా కష్టాల్లో ఉంటే మానవత్వంతో సాయం చేయడమే భారత విధానమన్నారు. తుర్కియేసిరియాల్లో భూకంప బాధితులకు సేవలు అందించి వచ్చిన భారత సహాయక బృందాలతో ప్రధాని ఢిల్లీలోని తన నివాసంలో సమావేశమయ్యారు. రెండు దేశాల్లో వారు 10 రోజుల పాటు అందించిన సేవలను ప్రధాని కొనియాడారు. గతంలో ఆఫ్ఘనిస్థాన్, ఉక్రెయిన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవుల్లోనూ భారత సహాయక బృందాలు విశేష సేవలందించాయని మోదీ కీర్తించారు. డాగ్ స్క్వాడ్ సామర్థ్యం పెరిగిందని మోదీ చెప్పారు. గుజరాత్ భూకంపవేళ 2001లో తాను వాలంటీర్‌గా సేవలందించానని, ఆ సమయంలో సేవలు ఎంత కష్టమో తనకు తెలుసన్నారు. విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న దేశాల్లో భారత జెండాతో సహాయక బృందాలు రాగానే బాధిత దేశాల ప్రజల్లో భరోసా పెరుగుతోందని, ఎన్డీఆర్ఎఫ్ కీర్తి నలుదిశలా వ్యాపిస్తోందని ప్రధాని ప్రశంసించారు. తుర్కియేసిరియాల్లో సేవలు ముగించుకుని భారత బృందాలన్నీ నిన్ననే న్యూఢిల్లీ చేరుకున్నాయి. నిన్న భారత బృందాలు స్వదేశానికి వస్తుండగా తుర్కియే సిరియాల్లో చాలా చోట్ల ప్రజలు చప్పట్లతో స్వాగతించారు. వరుసగా నిల్చుని చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరైతే భారత సహాయక బృందాల వారితో ఆటోగ్రాఫ్‌లు కూడా తీసుకున్నారు.తుర్కియే, సిరియాల్లో రెండు వారాల క్రితం 7.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి లక్షల ఇళ్లు, భవనాలు నేల కూలాయి. వేలాది మంది శిథిలాల కింద చిక్కుకొని 46 వేల మందికి పైగా మృత్యువాత పడ్డారు. భూకంపం సంభవించిన వెంటనే ఆపరేషన్ దోస్త్ పేరిట భారత ప్రభుత్వం సహాయక బృందాలతో పాటు సహాయక సామాగ్రిని, ఔషధాలను పంపింది. డాగ్ స్క్వాడ్‌లను కూడా పంపించింది. నుర్‌దాగీ, అంటక్యా ప్రాంతాల్లో 12 రోజుల పాటు భారత సహాయక బృందాలు సేవలందించాయి. ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు భారత సైన్యం కూడా వైద్య సేవల్లో పాలుపంచుకుంది. గాయపడ్డవారికి సైనిక డాక్టర్లు, నర్సులు సేవలందించారు. అనేకమంది ప్రాణాలు కాపాడారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అయితే రేయింబవళ్లు శిథిలాలను తొలగిస్తూ అనేకమందిని కాపాడారు. తుర్కియే, సిరియా దేశాల సిబ్బందితో పాటు స్థానికుల సహకారం కూడా తీసుకుని అనేక మంది ప్రాణాలను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడారు. భారత సహాయక బృందాల సేవలను ఐక్యరాజ్య సమితి సహా అనేక దేశాలు మెచ్చుకున్నాయి. కష్టకాలంలో సత్వరమే స్పందించి సహాయక బృందాలను పంపినందుకు తుర్కియే, సిరియా భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాయి.

## ప్రజల మధ్యకు వెళ్లండి..

# ఎమ్మెల్సీ అభ్యర్థులతో సిఎం జగన్



అమరావతి బ్యూరో : గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి రాజకీయంగా సామాజిక న్యాయం పాటించి పదవులను ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు పెద్దఎత్తున కట్టబెడుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. కొత్తగా అవకాశం దక్కిన ఎమ్మెల్సీ అభ్యర్థులు నిరంతరం ప్రజల మధ్య ఉండాలని సూచించారు. శాసనమండలికి ఎంపికైన ఎమ్మెల్సీ అభ్యర్థులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్‌ను కలిసి సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 18 మంది పేర్లను ప్రకటిస్తే అందులో 14 ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు చెందిన వారే ఉన్నారని సిఎం ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్సీలుగా బాధ్యతలు తీసుకుంటున్నవారు పార్టీ కోసం ఏం చేయగలుగుతారో అది చేయాలని, తను చేయాల్సింది చేశానని అన్నారు. రాష్ట్రంలో 175కు 175 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## 23న టీడీపీలో చేరుతా.. కన్నా



అమరావతి: ఈనెల 23వతేదీన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరతానని తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తనతో పాటు అనుచర గణం కూడా టీడీపీలోకి వస్తారన్నారు. జగన్ మీడియా తనపై అసత్యఆరోపణలు చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. జగన్ మాటలను ఒక్కసారి తిరిగి ఆలోచించుకోండని కన్నా అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే అరాచకపాలన మొదలు పెట్టారన్నారు. అరాచక పాలనకు తోడు పోలీస్ వ్యవస్థ కూడా దిగజారిపోయిందన్నారు.అరాచకాలు చేస్తున్న వారిని వదిలిపెట్టి పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పోలీసు వ్యవస్థ అరాచక వాదులకు అనుగుణంగా నడుస్తున్నారా అని ప్రశ్నించారు. జగన్ అధికారం శాశ్వతం కాదు, ప్రజలు తిరగబడిన రోజున మీకు ఎవరు తోడు వుండరని కన్నా హెచ్చరించారు. గన్నవరం టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎవరికైనా అన్యాయం జరిగితే పోలీసులను ఆశ్రయిస్తారు, పోలీసులే పట్టించుకోకపోతే ఎవరిదగ్గరకు వెళ్లాలని ప్రశ్నించారు. డీజీపీ తక్షణమే రాష్ట్రంలో జరిగే అరాచకాలకు స్వస్తి పలకాలని సూచించారు.

## స్థానిక సమస్యను ప్రపంచ యుద్ధంగా..

# మార్చేందుకు యత్నం : పుతిన్



మాస్కో : రెండు దేశాల మధ్య నెలకొన్న స్థానిక సమస్యను ప్రపంచ యుద్ధంగా మార్చేందుకు అమెరికా వంటి పశ్చిమ దేశాలు యత్నిస్తున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ మండిపడ్డారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలను ప్రారంభించి ఏడాది కావస్తున్న సందర్భంగా మంగళవారం పుతిన్ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ... ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలను క్రమపద్ధతిలో ముందుకు తీసుకువెళతామని అన్నారు. దశల వారీగా, తాము ఎదుర్కొంటున్న సైనిక లక్ష్యాలను జాగ్రత్తగా, క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని అన్నారు. ఉక్రెయిన్‌లో సైనిక దాడులు తీవ్రతరం కావడానికి పశ్చిమదేశాలదే పూర్తి బాధ్యత అని కూడా అన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి ఆజ్యం పోయడం, బాధితుల సంఖ్య పెరగడం వెనుక పూర్తి బాధ్యత పశ్చిమ దేశాల ప్రముఖులదేనని చెప్పారు. తాము తగిన సమయంలో తగిన విధంగా ప్రతిస్పందిస్తామని అన్నారు. తాము తమ దేశ ఉనికి గురించి మాట్లాడుతున్నామని చెప్పారు.

## ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నేతలపై...

# ఈడీ సోదాలు

## బొగ్గు స్కామ్‌లో తనిఖీలు






రాయ్‌పూర్/న్యూఢిల్లీ: ఛత్తీస్‌గఢ్ బొగ్గు స్కామ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సోమవారం పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నేతల నివాసాలతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. రాయ్‌పూర్‌లో ఈ నెల 24 నుంచి 26 మధ్య కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో ఈ దాడులు జరుగడం గమనార్హం. ఎమ్మెల్యే దేవేందర్ యాదవ్, పీసీసీ ట్రెజరర్ రామ్‌గోపాల్ అగర్వాల్, అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్, తదితర నేతల ఇండ్లలో ఈడీ తనిఖీలు నిర్వహించింది. బొగ్గు స్కామ్‌లో లబ్ధి పొందినట్టు భావిస్తున్న వారిని విచారిస్తున్నట్టు అధికారులు తెలిపారు. కాగా, పార్టీ నేతల ఇండ్లలో ఈడీ సోదాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.

---

## నీతి ఆయోగ్

# సిఇఓగా సుబ్రమణ్యం



న్యూఢిల్లీ : నీతి ఆయోగ్‌కు నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఓ)గా బివిఆర్ సుబ్రమణ్యంను క్యాబినెట్ కమిటీ ఆన్ అపాయింట్‌మెంట్స్ సోమవారం నియమించింది. ప్రస్తుత సిఇఓ పరమేశ్వరన్ అయర్ స్థానంలో సుబ్రమణ్యంను నియమించారు. పరమేశ్వరన్ అయర్‌ను ప్రపంచబ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించడంతో ఈ నియామకం జరిగింది. సోమవారం మరో ఉత్తర్వుల్లో ఐటిసి లిమిటెడ్ చైర్మన్, ఎమ్‌డిగా రాజేష్ రారును నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎగువభద్రపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి..

### రాయలసీమ మేధావుల ఫోరం డిమాండ్



అమరావతి: రాయలసీమ భవిష్యత్ ప్రమాదంలో పడే విధంగా కేంద్ర ప్రభుత్వం కర్ణాటకలో తుంగభద్ర పై నిర్మిస్తున్న ఎగువ భద్రకు జాతీయ హెూదా ప్రకటించడం.. తాజాగా ఏపీ, తెలంగాణ మధ్య 170 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కృష్ణా నదిపై తీగల వంతెన నిర్మాణ పర్యవేక్షణ కోసం అధికారుల కమిటీ ఏర్పాటు చేయడం వల్ల రాయలసీమ భవితవ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున ఏపీ ప్రభుత్వం వెంటనే రాజకీయ పార్టీలు, రాయలసీమ ఉద్యమ సంస్థలతో అఖిలపక్షం నిర్వహించాలని రాయలసీమ మేధావుల ఫోరం సమన్వయ కర్త మాకిరెడ్డి పురుషోత్తమ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

**కృష్ణపై తీగల వంతెన స్థానంలో అలుగు ఎందుకంటే..**

ఏపీ – తెలంగాణ మధ్య కృష్ణానది మీదుగా 170 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారిని నిర్మిస్తున్నది. అందులో భాగంగా సిద్దేశ్వరం దగ్గర కృష్ణానదిపై తీగల వంతెన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. రాయలసీమ ప్రజల చిరకాల కోరిక సీమ నీటి సమస్య పరిష్కారానికి కీలక పరిష్కారం సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పూర్తి చేయాలి. శ్రీశైలం రిజర్వాయర్ రాయలసీమకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. పై పెచ్చు 315 టిఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం చేసిన రిజర్వాయర్ నేడు పూడిక వల్ల 200 టిఎంసిల కన్నా తక్కువ సామర్థ్యానికి పడిపోయింది. పూడిక వల్ల నిల్వ సామర్థ్యం పడిపోవడంతో పాటు రిజర్వాయర్ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ కి 70 కిలోమీటర్ల ఎగువన సిద్దేశ్వరం దగ్గర తీగల వంతెన స్థానంలో అలుగు నిర్మాణం చేపడితే శ్రీశైలంకు పూడిక సమస్య రాయలసీమ ప్రాజెక్టులకు నీటి సరఫరాకు అవకాశం ఉంటుంది.

**ఎగువ భద్రకు జాతీయ హెూదా**

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కర్ణాటకలో తుంగభద్రపై ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇచ్చింది. బచావత్ అవార్డు మేరకు తుంగభద్ర నుంచి కృష్ణకు నీటి కేటాయింపు 21.5 టిఎంసి లు మాత్రమే ఈ ఏడాది సుంకేసుల నుంచి 630 టిఎంసిలు నీరు కలసింది. పుష్కలంగా నీటి లభ్యత ఉన్న తుంగభద్ర నీటిని రాయలసీమకు వినియోగించే అవకాశం గుండ్రేవుల, సిద్దేశ్వరం ముందే అంటే తుంగభద్ర నీరు కృష్ణలో కలిసే చోటు అలుగు నిర్మాణం చేపడితే రాయలసీమ ప్రాజెక్టులకు నీరు విడుదల చేయొచ్చు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# కా..ర్పొరేట్ పేరుతో.. పేదల జేబులకు క..న్నాలు


Doctor Name : DR
Total MRP Value 421.10
Saved Amount 84.22
Rounding Amount 0.12
Net Amount : 337.00

చీరాల, ఫిబ్రవరి 21, ప్రజాపాలన : అన్ని రకాల మందులు, అందరికీ అందుబాటులో, అతి తక్కువ ధరలో, అందజేస్తున్నాము అని భారీ ప్రచారంతో, రాజకీయ నేతలు, అధికారులచే ప్రారంభించబడిన కార్పొరేట్ మెడికల్ షాపులు మెడి"కిల్స్" గా మారాయి. చీరాల ప్రజలను ఏదో ఉద్ధరిస్తున్నామని ఉద్దేశంతో, ఒక వైపు నగరం నుండి సామ్రాజ్యాధిపతి పేరుతో ఒకరు, మరోవైపు నగరం నుండి ఆకాశంలో తేలియాడే అంత ఘనంగా మరొకరు, కార్పొరేట్ స్థాయిలో అతిపెద్ద షాపులు, తమవే అన్నట్లుగా భారీ ప్రచారంతో, రాజకీయ అతిరథ మహారథులు, అధి కారుల చేతుల మీదగా ప్రారంభించారు. చీరాల పట్టణంలో ఏ వీధి చూసినా, ఏ వాడ చూసినా, ఏ ఆటోల వెనుక చూసినా, ఆ కార్పొ రేట్ షాపుల పోస్టర్ల దర్శనమిచ్చేలా భారీగా ప్రచారం జరిగింది. ఎంఆర్‌పి రేటు ఇంత, మీకు ఇచ్చే డిస్కౌంట్ ఇంత, అని వివరంగా బిల్లు ఇస్తుంటే ప్రజలు పొంగిపోయారు. ఆయా కార్పొరేట్ షాపులలో, డిస్కౌంట్లో ఇస్తున్నారంట అన్న ప్రచారం జరగగానే, ఆయా షాపులలో కొను గోళ్లు ఒక్కసారిగా విపరీతంగా పెరిగాయి. తీరా కొద్దో, గొప్పో మెడికల్ ఫీల్డ్ పై అవగాహన ఉన్న వారు, వాళ్ళు ఇచ్చిన బిల్లులు చూసిన త ర్వాత, కార్పొరేట్ పేరిట జరిగే మాయాజాలంలో, ఇంత దారుణంగా నిలువు దోపిడీకి పాల్పడుతున్నారా అని, అవాక్కై పోతున్నారు. ఉదాహ రణకి ఆకాశంలో తేలియాడే అంత ఘనంగా ప్రారంభించిన కార్పొరేట్ స్థాయి అతి పెద్ద మెడికల్ షాపు వారు, 56 రూపాయల 42 పైసలు ఎమ్మార్పీ అని, 12 రూపాయల 41 పైసా డిస్కౌంట్ ఇస్తున్నామని 44 రూపాయల ఒక పైసా వసూలు చేయగా, తీరా అది బయట మార్కెట్లో ఏ చిన్న షాపులో కొన్నా, కేవలం 30 రూపాయలే కావటం గమనార్హం. ఇదిలా ఉంటే చరిత్ర కలిగిన సామ్రాజ్యాధిపతి పేరుతో, ప్రారం భిం చిన మరో కార్పొరేట్ షాపు వారు వారికి ధీటుగా, 50 రూపాయలు అమ్మే ప్రొడక్ట్ ని, మేమేమైనా తక్కువ తిన్నామా అన్నట్లుగా, ఏకంగా 118 రూపాయల 80 పైసలకు అమ్మి, తామేంటో నిరూపించుకుం టున్నారు. ఇక్కడ కొసమెరుపు ఏంటంటే ఆ ప్రోడక్ట్ ఎంఆర్‌పి 148 రూపా యల 50 పైసలు, డిస్కౌంట్ పోను 118 రూపాయల 80పైసలకు ఇస్తున్నట్లు, చెప్పటంతో వినియోగదారుడు పొంగిపోయాడు. అంతే కాకుం డా మొత్తం మీద మరో 2 శాతం తగ్గిస్తున్నామని, మొత్తం బిల్లు 337 రూపాయలు కాగా, కేవలం 329 రూపాయలు ఇస్తే చాలని, తీయని మాటలు చెప్పగానే, అబ్బో ఇంకేముంది ఇంత తగ్గిస్తున్నారా ఈ షాపులలో అనుకుంటూ వినియోగదారుడు ఆనందంతో బయటకు వచ్చేసా డు. తీరా అది కేవలం 50 రూపాయలకే అమ్మే ప్రోడక్ట్ అని తెలుసుకొని తనకి చెప్పింది తీయని మాటలు కాదు, మాయమాటలని అర్థం చేసుకొని లబోదిబో మన్నాడు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కానీ సంబంధిత శాఖ అధికారులు, ఎందుకు ని మ్మకు నీరెత్తినట్లు, వ్యవ హరిస్తు న్నారో వారికే తెలియాలి. కొన్ని బిల్లులు గమనిస్తే వాస్తవాన్ని, కార్పొరేట్ ముసుగులో చేసే నిలువు దోపి డిని గ్రహించవచ్చు. మరిన్ని పూర్తి వివరాలతో, ఏ ఏ షాపులలో ఏ స్థాయిలో నిలువు దోపిడి జరుగుతుందో, ముందు ముందు తెలుసు కుందాం.

## చంద్రబాబు ఆదేశాలతో గన్నవరం చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రావి

**పోలీసుల హౌస్ అరెస్ట్ ల వలయాన్ని చేధించారు**
**టిడిపి శ్రేణులతో కలిసి బైక్ పై గన్నవరం కోర్టుకు**
**పట్టాభి సహా 11 మంది నేతలను కలిసిన రావి**
**తాజా పరిణామాలపై గన్నవరం టీడీపీ శ్రేణులతోనూ చర్చ**



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 21: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాలతో కృష్ణాజిల్లా గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మంగళవారం గన్నవరం చేరుకున్నారు. పోలీసుల హౌస్ అరెస్ట్ ల వలయాన్ని చేధించుకుని టీడీపీ శ్రేణులతో కలిసి బైక్ పై చాకచక్యంగా గన్నవరం కోర్టుకు రాగలిగారు. పోలీసులు అరెస్ట్ చేసిన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి సహా 11 మంది టీడీపీ నేతలను కలుసుకున్నారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై వైసీపీ శ్రేణుల దాడి, వాహనాలను తగలబెట్టడం, నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడంపై అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారని రావి వివరించారు. ఈ పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని కూడా చంద్రబాబు విజ్ఞప్తి చేశారని తెలిపారు. అలాగే గన్నవరం ఘటనపై చంద్రబాబు బహిరంగ లేఖను కూడా విడుదల చేసినట్టు పట్టాభి, ఇతర టీడీపీ నేతలకు రావి తెలియజేయడం జరిగింది. పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు చెప్పారంటూ వారిలో రావి ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ పట్టాభి సహా 11 మంది టీడీపీ నేతలను గన్నవరం అదనపు జూనియర్ కోర్టుకు పోలీసులు తరలించారని చెప్పారు. గన్నవరంలో టీడీపీ కార్యకర్తలపై దాడులు, హింసాత్మక ఘటనలను చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నారని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూండాలు దాడులు చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమన్నారు. గన్నవరంలోని టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడంతో పాటు ఫర్నీచర్, కంప్యూటర్లు, అద్దాలను పగలగొట్టారని, వాహనాలకు నిప్పంటించారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా ఇంటిపై కూడా దాడులకు తెగబడ్డారన్నారు. కుటుంబ సభ్యులను కూడా ఫోన్లలో బెదిరించారన్నారు. దొంతు చిన్నా ఇంటి దగ్గర ఉన్న వాహనాలు, స్కూటర్లను కూడా తగలబెట్టారన్నారు. పట్టాభిని గన్నవరం పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతానికి తరలించారన్నారు. కుటుంబ సభ్యులకు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో వారంతా ఆందోళనకు గురయ్యారన్నారు. పట్టాభితో పాటు దొంతు చిన్నా ప్రాణాలకు కూడా ముప్పు ఉందని, పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలకు అండగా ఉంటామని చంద్రబాబు, నారా లోకేష్ లు భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దురాగతాలను టీడీపీ శ్రేణులు సమర్ధవంతంగా ఎదుర్కోవడం. జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రావి తెలిపారు. అనంతరం చంద్రబాబు ఆదేశాల మేరకు గన్నవరం టీడీపీ శ్రేణులను కలిశారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామంటూ వారిలో ధైర్యం నింపారు. పట్టాభి సహా 11 మంది టీడీపీ నేతల అరెస్ట్ ల తర్వాత తాజా రాజకీయ పరిణామాలపై కూడా గన్నవరం టీడీపీ కార్యకర్తలు, నేతలతో మాజీ ఎమ్మెల్యే రావి చర్చించడం జరిగింది.

**నాపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.. జడ్జికి తెలిపిన పట్టాభి**

అనేక పరిణామాల మధ్య టీడీపీ నేత పట్టాభిరామ్ ను గన్నవరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. తనపై గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని జడ్జికి పట్టాభి తెలిపారు. తనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లేసరికి స్టాఫ్ ఎవరూ లేరని చెప్పారు. ముసుగు వేసుకుని ముగ్గురు వ్యక్తులు పీఎస్‌కు వచ్చి.. వేరే గదిలోకి ఈడ్చుకెళ్లి ముఖానికి టవల్ చుట్టి కొట్టారని జడ్జికి వివరించారు. అంతేకాకుండా అరికాళ్లు, అరిచేతులపై తీవ్రంగా కొట్టారని చెప్పారు. తనను రాత్రంతా పోలీస్ స్టేషన్‌లు మార్చి హింసించారని జడ్జికి పట్టాభిరామ్ వివరించారు.

## రాష్ట్రంలో "రక్షణ" లేదు..:జీ.వీ ఆంజనేయులు



పల్నాడు జిల్లా. వినుకొండ. ఫిబ్రవరి 21 (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలో అరాచక సైకో జగన్ రెడ్డి పాలన సాగిస్తూ విధ్వంసాలకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారికి సహకరిస్తూ దగ్గరుండి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గన్నవరం టిడిపి కార్యాలయం పై వంశీ అనుచరులు దాడులు చేసి వాహనాలు ఫర్నిచర్లు ధ్వంసం చేయటం, కళంకిత పోలీస్ అధికారులు అందుకు సహకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ కుటుంబంలో మహిళపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేసిన వ్యాఖ్యలను బీ.సీ నాయకులు దొంతు చిన్న ఖండించడంపై కక్ష కట్టిన వంశీ అతని అనుచరులతో వైసిపి రౌడీ మూకలతో గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి చేయించడం,టిడిపి నాయకులు కార్యకర్తలు గాయపరిచి వాహనాలను దగ్ధం చేసి కార్యాలయంలో సామాగ్రిని దహనం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ గూండాలు మారనహోమాన్ని సృష్టిస్తుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు దగ్గరుండి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తలు, నాయకులపై మారణాయుధాలతో దాడి చేస్తే దాడి చేసిన వారిని వదిలేసి పోలీసులు టిడిపి నేతలు మీద కేసు పెట్టడం చట్టవేత్తమన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతల రూపంలో సైకోలు రాక్షసులు ఉన్నారని గన్నవరం ఘటనతో మరోసారి స్పష్టమైనదన్నారు. దాడి జరిగి గంటలు గడిచిన మీడియా స్థానిక నేతలు వచ్చినప్పటికీ దగ్గరలో ఉన్న పోలీస్లు రాకపోవడం విడ్డరమన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారిందని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను కూని చేస్తున్నారని విమర్శించారు. గన్నవరంలో జరిగిన మారణహోమం స్టేట్ స్పాన్సర్ టెర్రరిజంగా ఉందన్నారు.ప్రజా వ్యతిరేక పాలనతో టిడిపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం నేతలు దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏడాదిన్నర క్రితం టిడిపి జాతీయ కార్యాలయం పై దాడి జరిగితే పోలీస్ కూడా నమోదు చేయకుండా నిందితులను వదిలిపెట్టి ప్రోత్సహించడం చూస్తే జగన్ రెడ్డి సైకోతత్వ పాలనకు నిదర్శనం అన్నారు.సోషల్ మీడియా వేదికగా టిడిపి మహిళా నేతలు అనురాధ వంగలపూడి అనిత శిరీష తో పాటు పలువురు నేతలపై అసభ్య ప్రచారం చేసిన వివరాలను సాక్షాదారాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తే నేటికి చర్యలు లేకపోవటం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు పర్యటనకు భారీగా వస్తున్న ప్రజా స్పందనను చూసి ఓర్వలేక అనుమతులు లేవంటూ అనపర్తి వద్ద చంద్రబాబు నాయుడును అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలన, రాక్షస సైకో జగన్ రెడ్డినీ ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి చేసి విధ్వంసం సృష్టించిన వంశీ వర్గీలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందజేయాలి: పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 21 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్నప్రజా సంక్షేమ పథకాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి పల్నాడు జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారులు, 28 మండలాల తహసీల్దారు లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రభుత్వ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జగనన్న శాశ్వత భూ హక్కు,భూ రక్ష పథకం అమలు చేస్తున్నతీరును అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే లో డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డ్స్,సర్వే స్టోన్ ప్లాంటేషన్, ప్రభుత్వ, ప్రైవేటు భూముల గుర్తింపు,భూ హక్కు పత్రాల పంపిణి అంశాలకు సంబంధించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.పనుల్లో వెనుకబడిన మండలాలను ప్రస్తావించి వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ ఆధారిత హాజరు రిజిస్ట్రేషన్స్ కార్యక్రమం సత్వరం పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించు కోవడంలో వెనుకబడిన మండలాల అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదు లను నిర్ణీత సమయంలో తప్పని సరిగా పరిష్కరించాలని సూచించారు. 1902 కార్యక్రమం(జగనన్నకు చెబుదాం) జెకెసి ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఫిర్యాదుల నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలా వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. వన్ టైమ్ ల్యాండ్ కన్వర్షన్ పథకానికి సంబంధించి వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకునేందుకు అర్జీదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన ఆర్జీలను పరిష్కరించడంలో ఎక్కువ అర్జీలు పెండింగ్ ఉన్న మండలాల అధికారులు ఈ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అత్యధిక పెండింగ్ ఉన్నఅర్బన్, రూరల్ మండలాల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రభుత్వ భూముల్లో వ్యవసాయ సాగు చేసుకుంటున్న వారి వినతి మేరకు అర్హత కలిగిన వారు చేసుకున్న ధరఖాస్తులను వెంటనే పరిశీలించి వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించి రెవెన్యూ అధికారుల ద్వారా నివేదికలను త్వరిత గతిన తయారు చేసి కలెక్టరేట్ కు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు,ఎ.డి. సర్వేశాఖ నాగ శేఖర్, కలెక్టరేట్ ఎ.ఓ. అనిల్ కుమార్, ఎస్.ఓ లు కుటుంబరావు,యశోద తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ను మళ్ళీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా కృషి చేయాలి



చీరాల, ఫిబ్రవరి 21, ప్రజాపాలన : ముఖ్యమంత్రి జగన్‌ను, మళ్ళీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా,ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పిలుపునిచ్చారు.చీరాల మండలం, రామ కృష్ణాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గంలో, నూతనంగా ఎంపికైన సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చీరాలలో అత్యధిక మెజార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రి జగన్ కి గిఫ్ట్ గా ఇవ్వాలని, ఆ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీని మరింత బలోపేతం చేసే దిశగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలన్నారు. భవిష్యత్తులో ఎలా వ్యవహ రించాలో, తదితర పలు అంశాలపై సమీక్షించి, పలు సూచనలు, సలహాలు అందజేశారు. సమా వేశంలో మించాల సాంబశివ రావు, కె.వెంకట్రావు(కె.వి), బత్తుల అనిల్ కుమార్ తదితర మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, నూతనంగా ఎంపికైన సోషల్ మీడియా కన్వీనర్లు, కో- కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అరాచకాలు ఎంతో కాలం సాగవు



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:అధికార వైఎస్ఆర్సిపి అరాచకాలు ఎంతో కాలం కొనసాగవని నూజివీడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామ సర్పంచ్, సీనియర్ టిడిపి నేత కాపా శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు అధికార వైఎస్ఆర్సిపి అన్నివేళలా కుటిల కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఆదర్శ నేత, కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ప్రాతినిధ్యం వహించిన గన్నవరం నియోజకవర్గంలో రాజకీయాలను కక్షపూరితంగా మార్చటం దారుణమైన చర్యక చెప్పారు. గన్నవరంలో ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ కు తెలుగుదేశం పార్టీ రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే, నేడు అధికార వైఎస్ఆర్సిపి పంచన చేరి టిడిపి కార్యాలయం పై దాడులు చేసి, వాహనాలను తగులుపెడతం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి దారుణమైన చర్యలకు పాల్పడిన వారిని వదిలి తెలుగుదేశం పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులు చేయడం రాష్ట్రమంతా తిప్పడం, కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ఈ దుర్మార్గ పాలన ఎంతో కాలం కొనసాగదని రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, నేడు జరుగుతున్న దుర్మార్గ చర్యలపై పూర్తిస్థాయి విచారణ తో పాటు కఠిన శిక్షలు కూడా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు అక్కినేని చందు, మాజీ జెడ్పిటిసి అరికోటి పౌల్రాజ్, నాగేంద్రబాబు, టిడిపి నేతలు అభిమానులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణుల ద్రోహి జగన్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 21 (ప్రజా పలన ప్రతినిధి. ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయి బ్రాహ్మణులకు ద్రోహి జగన్ అని ప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ కొర్నేపాటి సంజీవరావు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం సంజీవరావు విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రకటించిన లిఎమ్మెల్సీలి భర్తీపై లిభగ్గుమన్న, నాయిబ్రాహ్మణులులి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గంగలో కలిపిన లిజగన్మోహన్ రెడ్డిలి. అని అన్నారు. ఎవరి అండతో అయితే మీరు లి151 సీట్లులి గెలిచారో, అదే నాయిబ్రాహ్మణులు ఈసారి మిమ్మల్ని అసెంబ్లీ నుంచి ఇంటికి పంపడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సిద్ధంగా ఉన్నాము అని తెలియచేస్తున్నామని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశపడ్డామని జగన్ ప్రభుత్వం ఒక్క నాయి బ్రాహ్మణ కూడా ఎమ్మెల్సీ కోటాలో పదవి ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం కుప్పకూలిపోతుందని అన్నారు.

## గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 21:పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లిరాష్ట్ర తెలుగుదేశం పార్టీ కుమ్మర శాలివాహన సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ నడికుడి వెంకటేశ్వరరావులి మాట్లాడుతూ గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై వల్లభనేని వంశీ అనుచరులు వైసీపీ నేతల దాడిని తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో సైకో లకు గుండెల్లో భయం మొదలైందని తెలుగుదేశం పార్టీని ధీటుగా దమ్ముగా ఎదుర్కోలేక కార్యాలయాలపై దాడులు చేయటం సిగ్గుచేటని అన్నారు.వైసిపి పార్టీ దిగజారుడు రాజకీయాలు రోజురోజుకు రాష్ట్రంలో ఎక్కువైపోయాయని లితెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మా అధినేత నారా చంద్రబాబునాయుడు కిలి వస్తున్న ప్రజాదరణ చూసి నేరుగా ఎదుర్కోలేక వైసిపి నాయకులు పోలీసులను,అధికారులను అడ్డం పెట్టుకొని ఆయనను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటని లితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు లి యువగళం పాదయాత్రతో వైసిపి నేతలకు ఊపిరి ఆడక ధడ మొదలైందని,రాష్ట్రములో వైసిపి పాలనతో రావణకాష్టముల మండుతుందని ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రతిపక్ష నేతలపై మరియు వారి కార్యాలయాలపై వైసీపీ నేతలు దాడులకు తెగబడుతున్నారని గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసి కార్యాలయ సామాగ్రి ధ్వంసం చేయడం అలాగే వాహనాలు తగలబెట్టడం ఏంటి ఈ దుర్మార్గపు చర్యని తీవ్రంగా ఖండించారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ భవిష్యత్తు ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించాలని లివెంకటేశ్వరరావులి హెచ్చరించారు

## (ఊ .సా) ఒక సిద్ధాంత వేత్త: డొక్కా



గుంటూరు ,ఫిబ్రవరి, 21, ప్రజా పాలన ప్రతినిధి : (ఊ .సా). ఒక సిద్ధాంత వేతని శాసనమండలి సభ్యులు ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు . గుంటూరు నాయి బ్రాహ్మణ హాస్టల్ వేదికలో సాంబశివరావు (ఊ, సా,) జయంతి సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో( ఉ ,సా) . కు ఒకటే లక్ష్యం అని బీసీలు రాజ్యాధికారంలోనికి రావాలని ఆయన రచనల్లో ఆలోచనలో ఒకే విధానం ఉండేదని డొక్కా అన్నారు. ఊ ,సా. సమాజంపై అధ్యయనం చేయగల వ్యక్తిని అందుకే ఆయనను ఉద్యమాల ఉపాధ్యాయుడని అనే వారిని అన్నారు . బీసీలు రాజ్యాధికారాన్ని లోనికి రావాలని కోరుకునేవారు ఆయన రచించిన పుస్తకాలను ప్రతి ఒక్కరు , చదివినప్పుడే ఆయన కర్తవ్యం, ఆశయాలను, సాధించగలుగుతారని, మాణిక్య వరప్రసాద్ అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన రచించిన పుస్తకాలను చర్చా వేదిక రూపంలో తీసుకు వెళ్ళేందుకు కృషి చేస్తానని, ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సభలో గుంటూరు జేఏసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ జేఏసీ అధ్యక్షులు తాడికొండ నరసింహారావు, అధ్యక్షత వహించారు ,మరో నేత పీవీ రమణయ్య మాట్లాడుతూ ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత ఊ, సా. అని కొనియాడారు. ప్రముఖ నగర వైద్యులు వెంకటేశ్వర్లు ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆశయం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో గుంటూరు నగరంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు తీర్మానం చేశారు కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నాగమల్లేశ్వరరావు రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు. చెరుకూరి శ్రీనివాసరావు, ఉగ్గం సాంబశివరావు, ఆకురాతి మురళీకృష్ణ, కొత్తపల్లి రమేష్ బాబు, పి హనుమంతరావు ,మేకల సాంబశివరావు, రైతు సంఘం అధ్యక్షులు శ్యామ్ రామిరెడ్డి, ఆలపాటి,✓ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## తెదెపా కార్యాలయం, పై దాడిని ఖండించిన రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునుపే భరత్



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 21: సోమవారం గన్నవరంలో వై.సీ.పీ కార్యకర్తలు రెచ్చిపోయి రాడ్లు, కర్రలతో తెదేపా కార్యకర్తలపై దాడి చేసి కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసి, కార్లు పై పెట్రోల్ పోసి దహనం చేసి, తెదేపా కార్యకర్తలపై రాళ్ల వర్షం కురిపించి అంతటితో ఆగకుండా తెదేపా నేత పట్టాభి పైన , తెదేపా రాష్ట్ర కార్యదర్శి బీసీ నేత దొంతు చిన్న పైన దాడిని తీవ్రంగా ఖండించిన భరత్. రాష్ట్రంలో పోలీసు శాఖ తీరు చూస్తుంటే వైకాపా.లో విలీనం చేశారని. వైకాపా గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ నిచ్చినట్లు అనుమానంగా ఉందని. గూండాలు దాడి చేస్తూ ఉంటే పోలీసులు మౌనంగా చూస్తున్నారు. అక్కడున్న రౌడీ మూకలు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్, కంప్యూటర్లు,అద్దాలు పగులగొట్టి పలు వాహనాలకు నిప్పు పెట్టినా సరే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు.దొంతు నాని ఇంటికి మరణాయుధాలతో వెళ్లి చంపుతామని బెదిరించారు.పట్టాభిని రాత్రంతా పోలీసులు ఇబ్బందులకు గురి చేయడాన్ని భరత్ తీవ్రంగా ఖండించారు. వల్లభనేని వంశీ తెదేపా పార్టీ నుండి గెలిచి ఎమ్మెల్యే అయ్యి ఇప్పుడు వైకాపా రంగు పులుము కొని అరాచకాలు సృష్టించడానికి సిగ్గుండాలని,రాష్ట్రంలో తెదేపా.కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అనగ తొక్కలని చూస్తున్నారనీ అది వైకపా వల్ల జరిగే పని కాదని,నిన్న దాడి చేసిన వారిపై నాన్ బెయిల్బుల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చేపడతామని భరత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాష్ట్రంలో ఆటవిక, కిరాతక పాలన: డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని మనం ఆటవిక యుగంలో, కిరాతక పాలనలో ఉన్నామని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 307 దుర్వినియోగం అవుతుందని గన్నవరంలో పట్టపగలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతో పాటు పోలీసుల అండతో పార్టీ నాయకులు, కార్యకర్తలపై కత్తులు, కర్రలతో రౌడీ మూకలు విచక్షణా రహితంగా కొట్టి తిరిగి తెదేపా నేతలపై కేసులు పెట్టడం దుర్మార్గమని ఆమె విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపే హక్కు ఉంటుందని అన్నారు. ధ్వంసమైన తెదేపా కార్యాలయాన్ని చూడటానికి వెళ్ళిన టిడిపి అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ను అరెస్టుచేసి ఎక్కడెక్కడో తిప్పుతుంటే ఆయన భార్య తన భర్తను ఏం చేశారో తెలియక ఆందోళనతో తన భర్తను చూపించమని వేడుకుంటుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారని ఒక ఆడబిడ్డ బాధకు స్పందించని ఈ జగన్ ప్రభుత్వం ఒక సైకో ప్రభుత్వం కాదా అని డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా టిడిపి మహిళా నేతలు పంచుమర్తి అనూరాధ, వంగలపూడి అనిత, గౌతు శిరీష తోపాటు పలువురు నేతలపై అసభ్య ప్రచారం చేసిన వారి వివరాలను సాక్ష్యాధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు కానీ ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రతిపక్ష నాయకులపై దమనకాండకు పాల్పడుతున్నారని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం, వేధించడం వంటి చర్యలతో రాజ్యాంగం ఇచ్చిన హక్కులను జగన్ ప్రభుత్వం కాలరాస్తోందని రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతతో ప్రభుత్వం బెంబేలెత్తి చంద్రబాబు నాయుడు, ఇతర ప్రతిపక్ష నేతల పర్యటనలకు, బహిరంగ సమావేశాలకు వస్తున్న భారీ ప్రజా స్పందనను చూసి వెన్నులో వణుకు మొదలై వైసిపి ప్రభుత్వం, నేతలు నానాటికీ దిగజారుతున్నారని భవిష్యత్తులో జగన్ మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని డాక్టర్ రాజలక్ష్మి స్పష్టం చేశారు.

## ఎస్.టి. బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి





రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలోని ఎస్.టి. బాలుర సంక్షేమ వసతి గృహమును సందర్శించారు. వసతులను పరిశీలించన తరువాత అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారితో చెప్పారు. అనంతరం ఎస్.టి. బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని అక్కడి బాలికాలతో అన్నారు. అనంతరం ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించారు. పర్యవేక్షణ గృహ వసతులను పరిశీలించడంతో పాటు బాలురతో కాసేపు మాట్లాడారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని వారితో చెప్పారు. ఏ పనైనా చేసే ముందు వారికి లేదా ఇతరులకి ఏదైనా నష్టం కలుగుతుందా అని ఆలోచించాలని, అలాంటి పనులు చేయరాదని చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే న్యాయ సేవల గురించి వివరించారు.

## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



పల్నాడు జిల్లా. రొంపిచర్ల . ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల హైవే రోడ్డుపై మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం జరిగింది. హైవే రోడ్డుపై ప్రమాదములు జరగకుండా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నరసరావుపేట ఏరియా సహాయకార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ మండల కేంద్రమైన రొంపిచర్లలో గల హైవే రోడ్డు పై తరచుగా ప్రమాదములు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల్లో అనేక మంది మృత్యువాత పడ్డారని అన్నారు. నరసరావుపేట, చెన్నై, హైదరాబాద్, ఒంగోలు తదితర నగరాలకు, పట్టణాలకు వెళ్ళేందుకు ఇక్కడ హైవే రోడ్డు క్రాస్ గా ఉందని అన్నారు. దీనివలన వాహనములు ఇక్కడకు వచ్చేటప్పుడు తరచుగా ప్రమాదములు జరుగుతున్నాయని అన్నారు. ఈ విధంగా తరచుగా ప్రమాదములు జరగటం వలన ప్రయాణీకులు, వాహనదారులు భయాందోళనలు చెందుతున్నారని అన్నారు. ఇక్కడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే ప్రమాదములు నివారించవచ్చునని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రమాదములు జరగకుండా హైవే రోడ్డు పై అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు హైవే రోడ్డు పై ప్రమాదములు జరగకుండా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేశారు. కొద్ది సేపు జరిగిన ఈ రాస్తారోకో లో రోడ్డు కిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని వారిచే రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు చక్రవరం సుబ్బరాజు, వెంకటేశ్వరరావు, పిడెం హుస్సేన్, వ్యవసాయకార్మిక సంఘం మండల నాయకులు జమ్ములమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంభాషిస్తేనే మాతృభాషకి మనుగడ.- హెచ్.ఎం.బి.సాల్మన్




చీరాల, ఫిబ్రవరి 21, ప్రజాపాలన : సంభాషిస్తేనే మాతృ భాషకి మనుగడ ఉంటుందని,పేరాల ఆంధ్ర రత్న పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ అన్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా,పాఠశాలలో, మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష తెలుగుని సుసంపన్నం చేసిన, గిడుగు రామమూర్తి చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,భూమిపై ఉన్న అన్ని జీవరాశుల్లో మానవుడు ఒక్కడే తన భావాలను, మాటల రూపంలో వ్యక్తం చేయగలుగుతాడని అన్నారు. పుట్టగానే తల్లి ఒడిలో నేర్చుకునే పదాలే మాతృభాష అన్నారు. నేడు మాతృభాషను నిర్లక్ష్యం చేస్తూ,పర భాషల వెంట పరుగులు తీస్తున్నారని, ఇతరభాషలను నేర్చుకోవడం అవసరమే, కానీ మాతృభాషను చిన్న చూపు చూడరాదన్నారు. కార్య క్ర మంలో ఉపాధ్యాయులు పావళ్ళశివవరప్రసాద్, టి.చంద్రశేఖర్,రాజేంద్ర ప్రసాద్, వెలు గొండా రెడ్డి, పవని భానుచంద్రమూర్తి, సీ.హెచ్.మా ధవి,సుకుమారి, ప్రసన్న కుమారి, మంత్రి కృష్ణమోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద భరితంగా మారిన ఇరుకువంతెన



గోకవరం ప్రజా పాలన వార్త ఫిబ్రవరి 21:ప్రమాద భరితంగా మారిన ఇరుకు వంతెన వలన వాహన చోదకులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం నుండి కోరుకొండ వరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం రోడ్డు విస్తరణ చేపట్టింది ఈ విస్తరణలో భాగంగా 15 అడుగుల ఉన్న ఈ రోడ్డును 30 అడుగులకు వెడల్పు చేయడం జరిగింది గోకవరం నుండి 30 అడుగుల వెడల్పుతో విస్తరణ చేపట్టిన ఆ పనుల్లో భాగంగా గోకవరం నుండి వీర లంకపల్లి మధ్యగల గల గంగాలమ్మ గుడి వద్ద ఉన్న కలవర్టును విస్తరించకుండా మామూలుగా రోడ్డు వేసి ఉన్నారు రోడ్డు వెడల్పు 30 అడుగులు చేయడంతో అతివేగంగా వస్తున్న వాహనాలు ఈ కల్వర్టు దగ్గరికి వచ్చేసరికి రోడ్డు వెడల్పు అడుగులు పరిమితం కావడంతో వేగంగా వస్తున్న వాహనాలు ఈ కలవటం ఢీకొని ప్రమాదాలు గురవుతున్నాయి ఇటీవల కాలంలో శివరాత్రి ముందు ప్రయాణికులతో వస్తున్నాయి ఒక ఆటో కల్వర్టు ఢీకొని ప్రమాదం గురి అయింది అదే విధంగా మోటర్ బైక్ మీద వస్తున్న ఇద్దరు వ్యక్తులు కలవటం ఢీకొని ప్రమాదానికి గురయ్యారు కలవట్టి వద్ద ఈ విధంగా ప్రమాదాలు జరగడం పట్ల వాహన సాధకులు భయాందోళనకు గురవుతున్నారు ఈ విషయమే వాహన చోటుకులు కలవట్టు వద్ద 30 అడుగుల వెడల్పుకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ విషయ ఆర్ అండ్ బి అధికారులకు సంప్రదించగా ఈరోజు తమ పరిధిలో లేదని హైవే రోడ్డు అధికారులు ఆధీనంలో ఉందని తెలిపారు హైవ రోడ్డు అధికారులు సంప్రదించగా వారు ఎటువంటి సమాధానం చెప్పట్లేదు రోడ్డు విస్తరణ పనులు చేపడతారు సిబ్బందిని గా ప్రశ్నించగా ఈ వాట్ పనులు తమకు రాలేదని పది అడుగుల రోడ్డు వెడల్పు చేయాలని వచ్చాయని కల్వర్టు వద్ద పది అడుగుల చేపట్టడం జరిగిందన్నారు తమ పది అడుగులతో చెప్పారు కావున ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డు విస్తరణ పనులు 30 అడుగులకు పెంచాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ చేపట్టిన సంగ్రామ పాదయాత్రను విజయవంతం చేయండి: ఎమ్మార్పీఎస్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) మాదిగల సంగ్రామ పాదయాత్ర విజయవంతం చేయడంలో భాగంగా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు పల్నాడు జిల్లా కేంద్రం లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కన్వీనర్ అద్దంకి బాబు మాదిగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కృంచే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నదున దానికి నిరసనగా ఈ నెల 25-02-2023 తేదీన సమయం 4 గంటలకు వినుకొండ నియోజకవర్గం శ్యావలపురం మండలం నుండి పాదయాత్ర ప్రారంభం కానుందని అన్నారు.ఈ పాదయాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం రేపు అనగా మార్చి 15వ తారీఖున రాజధాని ముట్టడిస్తామని అద్దంకి బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా మహాజన సోషస్ట్ పార్టీ కన్వీనర్ కనుమూరి కోటేశ్వరావు మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల నగేష్ మాదిగ. చిరుగురి నాగరాజు మాదిగ,.పత్తిపాటి కోటి మాదిగ,. గుజ్జలపూడి అశోక్ మాదిగ, మల్లపరపు రాజశేఖర్ మాదిగ, కోట చంటి మాదిగ ,తాళ్లూరి దేవదానం మాదిగ., మల్లెల మధు మాదిగ. ,బుదల జానీ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 22, ఫిబ్రవరి 2023

## అక్షరామృతమంతా మట్టిపాలేనా!

రెండుతెలుగు రాష్ట్రాల్లోనూ మాతృభాషను పాఠశాల విద్యామాధ్యమం నుంచి తొలగించి ఆ స్థానంలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టడం ఒక చారిత్రక తప్పిదం. ఎందుకంటే, ఇంగ్లీష్ ద్వారా వచ్చే వేలాది ఉద్యోగాలు కోట్లాదిమంది భారతీయులకు ఏమూలకూ సరిపోవు. లక్షలాదిమంది జనం భారతీయ భాషల ద్వారానే ఉపాధి పొందుతున్నారు. 2011-12 ఆర్థిక గణాంకాల ప్రకారం తెలుగు రాష్ట్రాల స్థూల జాతీయోత్పత్తి రూ.4,64,184 కోట్లు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ రాష్ట్రాలలో ఉన్న మొత్తం శ్రామిక శక్తి 1,07,77,950 మంది. వీరిలో అన్ని రకాల ఉద్యోగులూ, వ్యాపారులూ, రైతులూ, కూలీలూ ఉన్నారు. వీరందరూ రూ.4,64,184 కోట్ల సంపదను సృష్టించారు. ఇంత సంపద సృష్టించినవారిలో 32.50శాతం మంది నిరక్షరాస్యులు. వీరిలో 52.02శాతం మంది అక్షరాస్యులేగానీ, ఇంటర్మీడియట్ కూడా దాటనివారు. ఇకపోతే, మిగిలిన 15.48శాతం మాత్రమే గ్రాడ్యుయేట్లు. మన గ్రాడ్యుయేట్లందరికీ ఇంగ్లీష్ వచ్చునుకుంటే, కొద్దో గొప్పో తాము చేసే పనిలో ఇంగ్లీష్ వాడి సంపద సృష్టించగలిగినవాళ్ళు 15శాతం మాత్రమే. అంటే తెలుగు రాష్ట్రాలలో సంపదను సృష్టించేవారిలో 85శాతం మంది తెలుగూ తదితర మాతృభాషలనే వాడుతున్నారు. ఇంగ్లీష్‌ను ఒక భాషగా నేర్చుకోవడం వేరు, దానిని విద్యా మాధ్యమంగా అమలుపరచటం వేరు. ఇంగ్లీష్ మాధ్యమంతో దేశీయ స్థానిక భాషల ఆధారంగా నడిచే వందలాది పరిశ్రమలు మూలబడతాయి. దాంతో లక్షలాది ఉద్యోగాలు పోయి కోట్లాదిమంది ఉపాధి కోల్పోతారు. ఒకటి రెండు తరాలలో తెలుగు రాయగలిగినవాళ్ళూ చదవగలిగినవాళ్ళూ మిగలరు. తెలుగు సినిమాలూ తెలుగు టీవీ ఛానెళ్ళూ ఉండవు. తెలుగు రచనలు ఉండవు, రచయితలూ ఉండరు. వారు లేనిదే తెలుగు పత్రికలూ, తెలుగు ప్రచురణలూ ఇంకెక్కడ ఉంటాయి. అప్పుడు వేల యేండ్ల అస్తిత్వం కలిగిన తెలుగు ఏమవుతుంది? వేల యేండ్లుగా కవులూ రచయితలూ సృష్టించిన సాహిత్య సంపద ఏమవుతుంది?గత కాలపు నన్నయ, పాల్కురికి సోమన, తిక్కన, పోతన, శ్రీనాథుడు, పెద్దన, ధూర్జటి, రామలింగడు, శ్రీకృష్ణ దేవరాయలు, మొల్ల, అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు, వేమన, తరిగొండ వెంకమాంబల నుంచి నిన్నమొన్నటి చెళ్లపిళ్ల వేంకట కవులూ, విశ్వనాథ, జాషువ, శ్రీశ్రీ, దాశరథి, తిలక్, సినారె వీరందరి రచనలు ఏమైపోతాయి? 'భూషణాలు ఎన్నింటినో ధరించామని వేసుకున్న బట్టల్ని తీసివేస్తామా' అంటూ సామాన్యుని గొంతుకను వినిపించిన కవయిత్రులూ గేయకర్తలూ కావాలిప్పుడు: 'ఒక్క నిరుపేద ఉన్నంతవరకూ/ ఒక్క మలినాశ్రు బిందువు ఒరిగినంతవరకు/ ఒక్క ప్రేగు ఆకలి కనలినంతవరకు/ ఒక్క శుష్క స్తన్య సన్నిధిని క్షుధార్తి ఏడ్చు పసిపాప ఉన్నంతవరకు నాకు శాంతి కలుగదింక' – అని ఎలుగెత్తి చాటిన తిలక్ తెలుగు పలుకులు ఉండవింక. 'నా వచనం బహువచనం/ నా వాదం సామ్యవాదం/ కవిత్వం నా మాతృభాష/ ఇతివృత్తం మానవత్వం' అని తెలుగు హృదయోదయాన్ని ఆవిష్కరించిన సినారె కవిత్వాన్ని ఎవరు చదువుతారు!'కులమతాలు గీచుకున్న గీతలు జొచ్చి/ పంజరాన గట్టు వడను నేను/ నిఖిలలోక మెట్లు నిర్ణయించిన/ నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను' అని ఎలుగెత్తి అరిచిన నవయుగ కవి చక్రవర్తి జాషువ పలుకులు ఇంకెవరు వింటారయా! 'నరజాతి చరిత్ర సమస్తం/ పరపీడన పరాయణత్వం/... నరహంతలు ధరాధిపతులై/ చరిత్రలో ప్రసిద్ధి కెక్కిరి/...పరస్పరం సంఘర్షించిన/ శక్తులలో చరిత్ర పుట్టెను' అంటూ పోరాడనివాళ్ళు చరిత్ర హీనులని తేల్చిచెప్పిన మహాకవి కవితా ఝరి చదివి స్ఫూర్తి మత్వం పొందేవారు ఇక కానరారేమోగదా! 'ఒక వ్యక్తిని మరొక్క వ్యక్తీ/ ఒక జాతిని వేరొక జాతీ/ పీడించే సాంఘిక ధర్మం/ ఇంకానా! ఇకపై సాగదు' అని ఫెళఫెళారవాలు సృష్టించిన శ్రీశ్రీ కవితావేశాన్ని మరింక చదవగలిగిన యువజనం ఉంటారా! 'ఎవరు కాకతి! ఎవరు రుద్రమ!/ ఎవరు రాయలు! ఎవరు సింగన!/ అంతా నేనే! అన్నీ నేనే!/ అలుగు నేనే! పులుగు నేనే!/ వెలుగు నేనే! తెలుగు నేనే!' అంటూ, 'ప్రజాపీడకులపై అగ్నిధారలు కురిపించి,/ ప్రజల తరపున రుద్రవీణలు మోగించి,' ప్రజాస్వామ్యం కోసం తిమిరంతో సమరం సాగించి, మహాంధ్రోద్యమాన్ని తలపెట్టిన దాశరథిని ఇంక ఎవరు చదువుతారమ్మా! '...శుభమగు నాంధ్ర జాతికి/ విశుద్ధ యశోనిధి కన్నివేళలన్%--%' అన్న 'ఆది ఆంధ్రుడు' యశోభూషణుడు ఆచార్య ఇనాకుని శుభకామన వట్టిబోవునా!'బావా ఎప్పుడు వచ్చితీవు?/ సుఖులే, భ్రాతల్, సుతుల్, చుట్టముల్?' అని ఎలుగెత్తి తెలుగువారి నెల్ల పలుకరించే తిరుపతి వెంకట కవుల చిలిపి పలుకులకు ఇంక ఎవరు ఊ కొడతారో కదా! 'నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా/ తోడబుట్టిన రుణం తీర్చుకుంటనే చెల్లెమ్మా' అని తెలుగన్నల అనురాగాన్ని అక్కచెల్లెండ్లకు పంచిపెట్టిన గద్దరన్న పాట నీటిమీద రాతేనా.'ఎందరో మహానుభావులు అందరికీ వందనములు' అంటూ వేల కృతులతో తెలుగు మాగాణి పంట పండించిన త్యాగయ్యను ఇంకెవరు పాడుతారయ్యా! 'రాజుల్ మత్తులు, వారిసేవ నరకప్రాయంబు...' అని ఛీత్కరించిన ధూర్జటి పల్కులకేమి కానున్నదో! 'ఎక్కువ కులజుడైన హీనకులజుడైన నిక్కమెరిగిన మహానిత్యుడే ఘనుడు' అని కులాల హెచ్చుతగ్గులను నిలదీసిన అన్నమయ్యను ఇంక ఆలకించేదెవరు! 'భూమినాదియనిన భూమి ఫక్కున నవ్వు/ దానహీను జూచి ధనము నవ్వు' అంటూ తేటపరిచిన వేమనను మళ్ళీ కాదనుకొందామా!'పల్లెటూరి పిల్లగాడా పసులగాసే మొనగాడా' అంటూ పసిపిల్లలకు సైతం అర్థమయ్యే రీతిలో సుద్దులు చెప్పిన సుద్దాల హనుమంతు మోగిన గేయాలు ఎవరికోసం! 'నువ్వు ఎక్కదలచుకున్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు' అన్న ఆరుద్రనూ పట్టించుకోమా! 'వీరగంధము తెచ్చినారము, వీరుడెవ్వడొ తెల్పుడీ' అంటున్న త్రిపురనేని రామస్వామి వేడుకోళ్ళు ఎవరూ వినిపించుకోరా! 'మాదీ స్వతంత్రదేశం మాదీ స్వతంత్ర జాతి' అంటూ ఆకాశవీధుల చాటిన బాలాంత్రపు రజనీకాంతరావు మాటలు ఏమయ్యాయి!'తీరికే లేని విశ్వ సంసారమందు/ అలిసిపోయితివేమో దేవాదిదేవ!/ ఒక నిమేషము కన్ను మూయుదువు గాని/ రమ్ము! తెరచితి నా కుటీరమ్ము తలుపు!!' అన్న కరుణశ్రీ వేడుకోలు వినేదెవరు స్వామీ?! 'ఊరు మనదిరా.. ఈ వాడ మనదిరా.. పల్లె మనదిరా.. ప్రతి పనికి మనమురా.. నడుమ దొర ఏందిరో.. వాని దూకుడేందిరో' అని గర్జించిన గూడ అంజయ్య గుండె ధైర్యాన్ని చూసి జ్వలించేదెవరు! 'తను శవమై – ఒకరికి వశమై/ తనువు పుండై–ఒకరికి పండై/ ఎప్పుడూ ఎడారై – ఎందరికో ఒయాసిస్సై' అంటూ స్త్రీల పట్ల చెలరేగుతున్న హింసనూ, మన బాధ్యతారాహిత్యాన్నీ గుర్తు చేసిన అలిశెట్టి ప్రభాకర్ తెలుగు పదబంధాలు చదివేదెవ్వరు! 'మేం పాలిచ్చి పెంచిన జనంలో సగం/ మమ్మల్ని విభజించి పాలిస్తోంది' అంటూ లోగుట్టు బయటపెట్టిన సావిత్రి మొరను పట్టించుకొనేదెవరు! 'వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి,/ అయినా, గిన్నెలన్నిటిపైనా మా నాన్న పేరే' అంటూ రెండు వాక్యాల తేట తెలుగులో మొత్తం శ్రమ జీవుల హక్కుల పాఠాన్ని బుర్రకెక్కిస్తున్న విమల రాతలను గుర్తుంచుకొనేవారు ఎవరు!'మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు/ మచ్చుకైనా కానరాడు మానవత్వం ఉన్నవాడు' అని అడుగంటిపోతున్న మానవత్వాన్ని లేపి నిలబెట్టుకోవలిసిన అవసరాన్ని గుర్తించమని వేడుకొంటున్న అందెశ్రీ మాటలను ఇంకెవరు చదువుతారు!

# రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న మతోన్మాద పాలకులు

భారతదేశాన్ని హిందూ సాంస్కృతిక దేశంగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి భారతదేశం అతి ప్రాచీనమైన నదీ నాగరికత, సంపద కలిగిన దేశం. ఆర్యులు భారతదేశానికి రాకముందే సింధూ నాగరికత ఇక్కడ పరిఢవిల్లింది. సింధూ నాగరికతకు ముందే మాతృస్వామ్య వ్యవస్థ ఇక్కడ విస్తృతంగా వర్ధిల్లింది. భారతదేశంలో తల్లి సంస్కృతి వర్ధిల్లిన క్రమంలో ఆహార సేకరణ జరిగింది. నిజానికి భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని ఎవరు అర్థం చేసుకున్నారో, భారతదేశంలో ఉత్పత్తి క్రమాన్ని ఎవరు రూపొందించారో, ఇక్కడ కొండలు, లోయలు, జలపాతాలకు అనుగుణంగా ఎవరు తమ జీవన వ్యవస్థలను తీర్చిదిద్దుకున్నారో, ఎవరు భారతదేశ సంస్కృతీ వికాసానికి నిలువెత్తు సాక్ష్యాలో, ఎవరి అడుగుల చప్పుళ్ళతో ఇక్కడ కొండలు పులకరిస్తాయో ఇక్కడి నేల పండి ఒరుగుతుందో ఎవరు ఈ దేశానికి వలస వచ్చిన అనేక జాతులతో యుద్ధం చేసి కొన్నిసార్లు గెలిచి, కొన్నిసార్లు ఓడి ఈ దేశాన్ని ఒదిలిపెట్టకుండా తమ దేశీయతను చాటుకొన్నారో, ఎవరు అనేక తాత్విక ధారలకు సృష్టికర్తలో ఆ మూలవాసులకు, అస్పృశ్యులు అని పేరు పెట్టారు. వారి అణచివేతనే భారతదేశ చరిత్రగా తీర్చిదిద్దారు. భారతదేశాన్ని ఎందరో పాలకులు పరిపాలించారు. వారు భిన్న జాతులకు సంబంధించిన వారు. కాని సంస్కృతి అంతః ప్రవాహంగా ఉత్పత్తి పరికరాల పునాది మీదే నడుస్తుంది. ఒక గొడ్డలి ఎంతో పరిణామానికి మూలమైంది. ఒక్కొక్క ఉత్పత్తి పరికరం మన సంస్కృతినే మార్చి వేసింది. వలతో చేపలు పట్టడం ద్వారా, ఉలితో చెక్కను చెక్కడం ద్వారా ఎంతో పరిణామం జరిగింది. భారతదేశం ప్రతి పాలకునికి అర్థం కావాలని ఏమీ లేదు. ఆర్యులకు, యవనులకు, కుషానులకు, అరబ్బులకు, మొగలులకు, బ్రిటీష్ వాళ్ళకు, భారతదేశం అర్థం అయ్యిందని చెప్పలేం. వారంతా మూలధనాన్ని, మూల వాసుల్ని అణచివేయడానికి ప్రయత్నించిన వారే. క్రీస్తు పూర్వం 50 వేల సంవత్సరాల చరిత్రను వైదిక శఖం భారతీయ మూలవాసుల మూలాలను దెబ్బతీసింది. సంస్కృత భాషలోని కృత్రిమ కల్పనలు, నీచార్థాలను సృజించి, భారతీయుల సాంస్కృతిక మూలాలను దెబ్బ తీయడానికే ఎక్కువ ప్రయత్నం చేయడం జరిగింది. సామరస్యమూ, శాంతి, ప్రేమతో కూడిన మూలవాసుల భావనలను ధ్వంసం చేసే క్రమంలో బీభత్స, భయానక రసాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన చాలా చరిత్ర వక్రీకరించబడింది. ప్రధానమంత్రి క్రైస్తవులకు, ముస్లీంలకు దగ్గర కమ్మంటున్నారు. నిజమైన సంస్కృతీ వికాసం మతవాదుల్లో లేదు. హేతువాదులు, భౌతికవాదులు, అంబేద్కర్ వాదులు లౌకికవాదుల్లో వుంది. అసలు భారత దేశానికి మొదటి దర్శనం–చార్వాక దర్శనం, రెండవ దర్శనం– జైన దర్శనం, మూడు – బౌద్ధ దర్శనం, నాలుగు – సాంఖ్య దర్శనం. ఇవన్నీ నిరీశ్వర వాద దర్శనాలే. బౌద్ధ దర్శనం సాంఘిక సమానత్వానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలబడింది. బౌద్ధ దర్శనం మూలవాసుల నుండి జనించింది. పుట్టుక మరణం యొక్క మూలాలను అన్వేషించి మానవుడు ప్రకృతిలోనుండి జనిస్తాడు. ప్రకృతిలోకి నిర్యాణం చెందుతాడని తేల్చి చెప్పింది. శీలం అనగా నైతిక ప్రవర్తనని. నిష్కామం అనగా ప్రాపంచిక సుఖాల పట్ల వైముఖ్యం చూపటమని. వీరమనగా కృత నిశ్చయతని నిర్వర్తించదలుచుకున్న సత్కార్యాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ మోసపోకుండా చేయడమే వీరమని, సాహస ప్రవర్తనమే కాంతి అని, సుఛ అనగా సత్యవర్తనమని, సంకల్పం అనగా నీ ధ్యేయ సాధన పట్ల స్థిర నిశ్చయంతో కృషి చేయటమని, మానవాళి పట్ల దయార్ధ్ర దృష్టితో మెలగడం కరుణని సాటి వారి పట్ల సౌహార్ధ్ర దృష్టితో మెలగడమే మైత్రి అని ఈ సౌశీల్య విధానాలు ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పాటించాలని బుద్ధుడు ప్రబోధించాడు. బుద్ధుడు వ్యక్తి నిర్మలత్వానికి కూడా ప్రాధాన్యం ఇచ్చాడు. ఒక వ్యక్తి నిర్మలత్వానికి దురాశ, వ్యామోహం, అజ్ఞానం, ప్రాణహాని, దొంగతనం, వ్యభిచారం, అబద్ధమాడటం వంటి అవలక్షణాలు హానికరమని ఆయన ఉద్బోధించాడు. బుద్ధుని సిద్ధాంతాలు అప్పటి వరకు వైదిక సంస్కృతి ఆచరణ లోకి తీసుకు వచ్చిన మూఢ నమ్మకాలను, యజ్ఞ యాగాదులను వ్యక్తి స్వార్థాన్ని, దుష్ట ప్రవర్తనను ఖండించి నూత్న సామాజిక దృక్పథాన్ని ప్రబోధించాయి. బుద్ధుడు తన హేతువాద దృక్పథంతో మానవ మేధో సంపత్తికనుగుణంగా ఎలా నూత్న సిద్ధాంతాన్ని రూపొందించాడో చెబుతూ జస్టిన్. ఆర్.ఆర్.భోలె ఇలా వ్యాఖ్యానించారు. బౌద్ధం శ్రామిక సంస్కృతికి అనుబంధంగా ముందుకు వచ్చింది. శ్రామిక కులాలన్నీ బౌద్ధంలో ఇమిడిపోయాయి. నిజానికి క్రీ॥పూ 6వ శతాబ్దం నుండి భారతదేశం బౌద్ధ సంస్కృతిలోనే నడిచింది. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ బౌద్ధ సూత్రాలను పొందుపరిచారు. ఏ మతం వారైన ఆ మతాన్ని వ్యక్తిగతంగానే ఉంచుకోవాలి గాని, దాన్ని రాజ్యం మీదకు రుద్దకూడదు. నిజానికి భారతదేశ సంస్కృతీ నిర్మాతలైన దళితులు, బహుజనులు, ఆదివాసులు ఇప్పటికి నదుల్ని ప్రేమిస్తారు. వీరిలో హింసావాదం లేదు. హింసకు వీళ్ళు వ్యతిరేకులు. వీరు మానవ జీవన వికాస ప్రకాశితులు. వీరికి జీవించే హక్కు కావాలి. అయితే భారతదేశంలో ఈనాడు జీవించే హక్కు కాలరాయబడుతుంది. అయితే మతం, మత స్వేచ్ఛ గురించి చర్చించుకునే క్రమంలో మనం ప్రధానంగా గమనించాల్సింది ఏమిటంటే లౌకిక భావంతో వ్యవహరించాల్సిన ప్రభుత్వాలే మత తత్వాన్ని ప్రేరేపిస్తున్నాయి. మరోప్రక్క భారత రాజ్యాంగం అమలు జరిగిన రోజు జనవరి 26న రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింటుందని భారతీయులందరూ ఆందోళనలో ఉన్నారు. 179 దేశాల్లో భారతదేశం 93వ స్థానానికి ఆర్థిక సూచిలో దిగజారి పోయింది. సుసంపన్నమైన భారతదేశంగా చెప్పబడుతున్న మన నేలలో ఆకలి చావులతో మరణిస్తున్న వారి సంఖ్య పెరగడం ఆశ్చర్యం. ముఖ్యంగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య కూడా పెరిగింది. కుల, మత, అసమానతలు నిరంతరం పెరుగుతున్నాయని అణచివేతలు, గృహహింస విపరీతంగా పెరిగిపోతున్నాయని సామాజిక సర్వేలు చెపుతున్నాయి. మరోప్రక్క కార్పోరేట్ పెట్టుబడిదారీ సామ్రాజ్యాన్ని అదానీ, అంబానీ వంటి శక్తులు అక్రమంగా విస్తరిస్తూ వెళ్తున్నాయి. మరోప్రక్క ఆంధ్రప్రదేశ్‌లోనే అదానీ గ్రూపులు గంగవరం, కృష్ణపట్నం పోర్ట్, విశాఖ ఉక్కు పరిశ్రమ, బందర్ పోర్ట్, కృష్ణపట్నం థర్మల్ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్లాంట్లు కైవసం చేసుకుంటూ వెళుతున్నారు. అదాని ఎంటర్‌ప్రైజెస్ ముఖ్యంగా దేశంలోని అతిపెద్ద బొగ్గు వాణిజ్య సంస్థగానూ, అతిపెద్ద ప్రైవేట్ ఎయిర్ పోర్ట్ ఆపరేటర్ గాను విస్తరిస్తూ వెళ్తుంది. 2018లో భారత ప్రభుత్వం ఆరు విమానాశ్రయాలను అదానీ గ్రూప్‌కి ధారధత్తంగా ఇచ్చింది. అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం ఇలా భారత ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు అధీనం చేయడం వల్ల భారతదేశంలో దళిత బహుజన యువకులకు ఉద్యోగ వసతి గగనకుసుమం అయింది. మోడీ పాలనలో వ్యవసాయరంగం అతి దారుణంగా దెబ్బతిన్నది. ఇది వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడం మూలంగా కాదు. వ్యవసాయ ఉత్పత్తి ధరలు విపరీతంగా పడిపోవడం వల్లనే అన్నది యదార్థం. పండిన పంటకు గిరాకీ సరిగా ఉండకపోవడం ఒకవైపు, గిట్టుబాటుగాని మద్దతు ధరలు మరోవైపూ, దీనితో పాటు ఆర్థిక సంస్కరణల్లో భాగంగా యూజర్ చార్జీలు పెరిగిపోవడం, అనేక వ్యవసాయ ఇన్‌పుట్లపై సబ్సీడీలు తగ్గించడం ఒకవైపు, ఉత్పత్తి ఖర్చు పెరిగిపోవడం మరోవైపు. ఫలితంగా వ్యవసాయం గిట్టుబాటు కాకుండా పోయింది. రైతులు రుణగ్రస్తులయ్యారు. లక్షలాది మంది జీవన వ్యవస్థలు కుంటుపడ్డాయి గ్రామాల నుంచి వలస వెళ్ళిపోతున్నారు. ఈ సంక్షోభం నుండి రైతాంగాన్ని కాపాడటానికి బదులు వ్యవసాయ రంగం కార్పోరేటీకరణను ప్రోత్సహిస్తున్నది. ప్రపంచ వాణిజ్య (డబ్ల్యూ.టి.ఓ.) షరతులు కూడ మన దేశ రైతాంగానికి ప్రతికూలంగా ఉన్నాయి. బి.జె.పి. తన సంఖ్యా బలంతో పార్లమెంటును మతవాద భావజాలలకు వేదికగా మార్చింది. పార్లమెంటరీ కమిటీల పరిశీలనలు లాంటి పద్ధతులు పార్లమెంటరీ ప్రొసీజర్లు లేకుండానే చట్టాలు అత్యధిక చేయబడుతున్నాయి. ముఖ్యమైన చట్టాలు ఎలాంటి చర్చ లేకుండానే గందర గోళాల మధ్యనే పాసవుతున్నాయి. పార్లమెంటులో అంతర్గత నియంతృత్వం కొనసాగుతుంది. రాజ్యాంగం పార్లమెంటులో అనేకసార్లు ఉల్లంఘించబడుతుంది. పార్లమెంటు పట్ల తన జవాబుదారీ తనం నుండి మోడీ ప్రభుత్వం తప్పుకుంటున్నది. నూట పదకొండుమంది ఎస్.సి., ఎస్.ఎస్‌టి. ఎం.పి.లు పార్లమెంట్‌లో సామాజిక న్యాయాన్ని సాధించుటలో నిరంతరం విఫలం అవుతున్నారు. మహిళా ఎం.పి.ల హక్కుల పోరాట స్వరాలు ఆర్తనాదాలుగా మిగిలిపోతున్నాయి. ఆయా భాషా రాష్ట్రాల హక్కుల పోరాటాలను పార్లమెంటు వ్యవస్థలో విస్తరిస్తూ వెలుతుంది. మోడీ పాలనలోనూ అదే జరుగుతున్నది. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, ప్రజాస్వామ్యం, మానవహక్కులు, మొదలైన వాటన్నింటినీ వాగ్దానం చేస్తున్న భారత రాజ్యాంగం వర్ణ వివక్షతతో వ్యవహరిస్తుంది. పేదలకు భూమి పంపకం నిలిపివేసింది. గిరిజనుల భూముల రక్షణను నిరాకరిస్తుంది. ఆదివాసుల జీవన ప్రమాణాలు విద్యా వైద్య వసతులు నానాటికి కుంటుపడుతున్నాయి. రక్తలేమి స్త్రీల సంఖ్య పెరుగుతుంది. గర్భవతులకు, విధవరాండ్లకు సంరక్షణ లేదు. ఆర్థిక సామాజిక, రాజకీయ అంతరాలు పెంచివేయటానికి ఈ ప్రభుత్వం తోడ్పడింది. అతి కొద్ది మందిగా ఉన్న అత్యధిక సంపన్నులను ఒకవైపు, అత్యధికులైన అతి పేదలను మరొక వైపున నిలిపింది. ఈ విషయంగా మనం తప్పక బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను మననం చేసుకోవలసిన అవసరం ఉంది. సామాజిక అసమానతలు తొలగించే క్రమంలోనే ఆర్థిక అసమానతలు తొలగడమే గాక అంబేద్కర్ శ్రామికవర్గం హక్కులు, ప్రాతినిధ్యం, సాధికారతల గురించి కూడా చాలా వివరణాత్మకమైన వివరణలు 1943 సెప్టెంబర్ 6,7 తేదిల్లో కొత్త ఢిల్లీలో జరిగిన కార్మిక సమ్మేళనంలో ఇచ్చిన మహోపన్యాసం చాలా విశ్లేషణాత్మకమైంది. అందులోని చాలా అంశాల ఉల్లంఘన మనకు ఈనాడు దృశ్యీకృతం అవుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కింద అత్యధికుల అభీష్టం మేరకు శాసన విధానం, పాలనా విధానం ప్రస్తుత పరిస్థితిలో జరుగుతున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కింద ఎన్నికలలో అత్యధికులు దేశం యొక్క పరిశ్రమలలో సాంఘికత్వం, సంస్కృతి వైపుకు మొగ్గు చూపవచ్చు. తదుపరి వచ్చే ఎన్నికలలో అత్యధికులు దాని వ్యతిరేకతలు తెలుపవచ్చు. దేశ సాంఘికత్వానికి వ్యతిరేకతను అత్యధికులు వారి చట్టాలు రూపొందించగల శక్తిని ఉపయోగించవచ్చు. లేక దేశ సాంఘిక త్వానికి అనుకూలంగా అత్యధికులు చేసిన దానిని చెరిపివేయవచ్చు. దేశ సాంఘికత్వానికి అనుకూలత దాని చట్ట రూపకల్పన శక్తిని ఉపయోగించి ఇది వరకు వారి వ్యతిరేకులు చేసిన దానిని మార్చవచ్చు. ఎవరైతే సంఘానికి ఆర్థిక నిర్మాణాన్ని, దేశ సాంఘికత ఆధారంగా రూపకల్పన చేయదల్చారో వారు ప్రాథమిక ఆవశ్యకతను విస్మరించకుండా పూర్తిచేయాలని గుర్తించుకోవాలి. అటువంటి సాధారణ న్యాయపరమైన అంశాలను ఒక సాధారణ ఆధిక్యతతో ఎవ్వరి రాజకీయ భవిష్యత్తు ఎప్పటికీ హేతుబద్ధమైన కారణాలతో నిర్ణయింపబడవో అట్టి వారికి చేయడానికి, చేయలేకపోవడానికి హక్కు ఉంది. ఈ విధమైన కారణాలతో రాజకీయ ప్రజాస్వామ్యం ఈ సాధనకు సరిపడదు. సంఘ ఆర్థిక నిర్మాణాన్ని రాజ్యాంగం నిర్దేశించాలన్న ప్రతిపాదనకు అనుకూలమైన ఈ విషయం నిర్వివాదాంశం, ఆర్థిక నిర్మాణం విధానం ఎలా ఉండాలన్నదే మిగిలి ఉన్న ప్రశ్న. ఇక్కడ మొత్తం ఈ మూడు విధానాల నుండి ఎంపిక చేయాలి. 1. పెట్టుబడిదారి విధానం, 2. సోషలిజం, 3.కమ్యూనిజం. శ్రామికుల ఎంపిక ఎలా ఉండాలి? శ్రామికులు పెట్టుబడిదారి విధానాన్ని ఎంపిక చేసుకోలేరు, ఆ విధంగా పెట్టుబడిదారి విధానాన్ని ఎంపిక చేసుకుంటే శ్రామికులు వారి స్వేచ్ఛను కోల్పోతారు. ఈ విధానంలో శ్రామికులకు ఒక వెనులుబాటుంది. అది వారి భవితవ్యానికి ముఖ్యమైన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ సంతోషాలు పొందడంలో ప్రజాస్వామ్య దేశాలు అవలంబించే ఒకే ఉపాయం ఏంటంటే ప్రభుత్వ అధికారాన్ని రాజకీయ రంగంలో తక్కువగా జోక్యం చేసుకోవడం. చాలా శక్తివంతమైన వ్యక్తుల ఆధిక్యతను అణచటానికి సాధారణ శాసనాధికారాన్ని మేల్కొల్పి, తక్కువ శక్తివంతమైన ఆర్థికరంగంపై అసంబద్ధమైన ఇబ్బందులను విధించకుండా ఉండడం. ఈ అంబేద్కర్ ఆలోచనలు రాను రాను భారతీయ సమాజాన్ని పునః నిర్మించడానికి అత్యవసరం అవుతున్నాయి. ఆయన రాజ్యాంగ రచన ముందు, వెనుక అన్ని తరగతుల ప్రజల జీవన ప్రమాణాలను దర్శించారు. ఆయన ప్రధానంగా భావించిన విషయం భారతదేశానికి అనేక మతాలు వచ్చాయి, అనేక మతాలు ఇక్కడే ఆవిర్భవించాయి. అయితే ఏ మతాధిపత్యంలోకి భారతదేశం వెళ్ళకూడదు. భారతదేశం లౌకిక రాజ్యంగానే మనగలగాలి. భారతదేశంలో ప్రతీ పౌరుడు ఒకే సామాజిక, ఆర్థిక, రాజకీయ గౌరవాన్ని కలిగి ఉండాలి. అలా ఉన్నప్పుడే నేను రూపొందించిన రాజ్యాంగం అన్ని దిశలా ప్రతిఫలిస్తుంది. ముఖ్యంగా తరతరాలుగా అణచివేయబడిన స్త్రీలు ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో, ఆర్థిక ప్రతిపత్తితో స్వావలంబనతో జీవించే పరిస్థితులు రావాలి. ఎందుకంటే భారతదేశంలో ఇప్పటికీ స్త్రీలు అవమానించబడుతున్నారు. అణగద్రొక్కబడుతున్నారు. ఆత్మన్యూనతకు గురి చేయబడుతున్నారు. గృహహింసకు బలవుతున్నారు. ఇంకా మన సమాజం పితృస్వామిక ఆధిపత్యంలోనే ఉంది. స్త్రీ విముక్తి రాజ్యాంగ సూత్రాల ఆచరణ నుండే లభిస్తుంది. 1946లో రాజ్యాంగ పరిషత్ డిసెంబర్ 9న తొలిసారిగా సమావేశం అయ్యింది. 1947 ఆగష్టు 15న అది స్వతంత్ర భారత సర్వసత్తాక రాజ్యాంగ పరిషత్ అయ్యింది. 1948 నవంబర్ 4న రాజ్యాంగ ముసాయిదా అంబేద్కర్ సమర్పించారు. 1949 నవంబర్ 26న తుది రాజ్యాంగాన్ని ఆమోదించారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా డా॥బి.ఆర్. అంబేద్కర్ దీనిని సమర్పించారు. 1947 ఆగష్టు 15 నుంచి 1950 జనవరి 26 మధ్య అవసరమైన మార్పులు చేయబడ్డాయి. డా॥బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన కృషిలో తన ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టారు. అందుకే ఆయన భారత దేశంలోని ప్రజలందరు ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ సాంకేతిక రంగాలన్నింటిలో సమానతను సాధించుకోవడమే ఈ రాజ్యాంగం యొక్క లక్ష్యమని ప్రకటించారు. ఆ మార్గంలో నడుద్దాం.



డాక్టర్. కత్తి పద్మారావు
దళిత ఉద్యమ నేత
9849741695

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి..: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: స్థా నిక గెంటేల శకుంతలమ్మ కళాశాల నందు కళాశాల 55వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా ఆం ధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉ దయభాను వారి సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామి నేని విమలభాను హాజరైనారుఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పి స్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువు లో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసు కో వాలని తెలిపారు, సమాజంలో మారుతున్న సాంకేతి క పరిజ్ఞానంతో విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకొని భావి భారత పౌరులుగా మారాలని సూచిం చారు,నేడు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి సంక్షేమ పాలనలో విద్యావ్యవస్థలో విప్లవా త్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు, దే శంలో ఎక్కడా లేనివిధంగా నాడు నేడు ద్వారా ప్రభు త్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారన్నారుఈ సందర్భంగా విమలభాను మా ట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర పోషించాలని అని అన్నారు,విద్యార్థులు చదువు తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపా రు,అదేవిధంగా విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి పెం చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని,చేడు అలవాట్లు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విమ లభాను ఫౌండేషన్ తరుపున విద్యా తరగతుల్లో ప్రథ మ శ్రేణి సాధించిన విజయ,బెస్ట్ స్టూడెంట్ అవార్డు గోపికృష్ణ,గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ తిరు పతమ్మకు ఒక్కొక్కరుకు పదివేల రూపాయలు ఫౌం డేషన్ తరపున విద్యార్థులకు అందజేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం



నరసాపురం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆక్యుపంక్చర్ మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం నరసాపురం మండలం వేముదీవి గ్రామంలో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రామ్మోహన్ నాయుడు ప్రారంభించి మాట్లాడారు. పురాతన ఆక్యుపంక్చర్ వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఈ వైద్యాన్ని రాయితీలతో అందిస్తున్నాయని అన్ని రకాల వ్యాధులు, దీర్ఘకాలిక నొప్పులను ఆక్యుపంక్చర్ వైద్యంతో తగ్గించుకోవచ్చని అన్నారు. హైదరాబాదు కాస్మిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ సంస్థ నరసాపురం నియోజకవర్గంలో ఈ వైద్య శిబిరాల ఏర్పాటుకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. తన కొవ్వలి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా, కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల నాగరాజు, ఉంగరాల గిరివాసు, ఏడుకొండలు, ఘంటసాల వేణు, నంద్యాల ప్రసాద్, సంకు భాస్కర నాయుడు, నంద్యాల హనుమ, నంద్యాల సురేష్, వడ్డి ముక్తేశ్వరరావు, భోగిరెడ్డి ముత్యం, నిమ్మకాయల బాబ్జీ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీల కు పెద్దపీట వేసిన జగన్



గోకవరం ప్రజా పాలన పిబ్రవర్ 21 రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో 18 స్థానాలకు గాను 14 స్థానాలను బీసీ ఎస్సీ లకు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 5 సంవత్సరాలు కాలంలో 48 ఎమ్మెల్సీ స్థానాలకు గాను18 స్థానాలు బీసీ ఎస్సీలకు మాత్రమే కేటాయించడం జరిగిందని మిగిలిన30 స్థానాలు ఓసిలకు కేటాయించారు అన్నారు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సర కాలంలో బీసీ ఎస్సీలకు 30 స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు మిగిలిన 14 స్థానాలు ఓసిలుకి కేటాయించడం జరిగిందని తెలిపారు సీఎం జగన్ బీసీ ఎస్సీలకు స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపికలో అన్ని వర్గాల వారికి పెద్దపీట వేసి బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని బీసీలు అంటే బ్యాక్ బోన్ అని మరోసారి రుజువు చేశారు అన్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలుతోపాటు తాను నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేకూరుస్తానని సీఎం జగన్ అన్ని వర్గాలకు చెందిన వారికి సముచిత స్థానం కల్పించారు ఆన్నారు బిసి ఎస్సీలు అంతా సీఎం జగన్మోహన్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుకోవాలని కోరారు మరల సీఎం జగన్ రెడ్డిని బీసీ ఎస్సీలు అంతా అండదండలుగా ఉంటూ రాబోయే ఎన్నికల్లో జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అలాగే జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులుగా జ్యోతుల చంటిబాబు ని ఎస్సీ బీసీలు అన్ని వర్గాలవారు ఐక్యతతో వారిని గెలిపించుకోవాలని కోరారు

# బీసీ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్



గుంటూరు, ఫిబ్రవరి, 21 ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి... పీడిత తాడిత బలహీన మైనార్టీల ప్రియతమ నేత... రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శాసనమండలి సభ్యుల ఎంపికలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కలిగించి బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటంలో బీసీలు బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు.. బ్యాక్ బోన్ క్లాస్ అని గుర్తించిన మన సీఎం జగన్మోహన్ రెడ్డి కు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా విషయానికి వస్తే బాపట్ల జిల్లా నుండి శ్రీమతి పోతుల సునీత పల్నాడు జిల్లా నుంచి జగన్ నాయకత్వాన్ని నమ్ముకుని ఉన్న సీనియర్ నేత మర్రి రాజశేఖర్ కు గుంటూరు జిల్లా నుండి స్నేహశీలి బిసి వర్గానికి చెందిన మాజీ పోలీస్ అధికారి మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం కు శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేయటం వలన జిల్లా నాయకుల్లో కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలు వేస్తుంది. కాగా శాసనమండలి సభ్యులుగా ప్రకటించిన వెంటనే చంద్రగిరి ఏసురత్నం యూత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా పెద్ద ఎత్తున బస్టాండు పాత బస్టాండు మార్కెట్ శంకర్ విలాస్ సెంటర్ లాడ్జి సెంటర్ కొరటపాడు ఎల్వీఆర్ క్లబ్ మీదగా తన నివాసం వరకు కార్యకర్తలు అభిమానులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చి కార్యకర్తలు అభిమానులు నాయకులు స్వీట్స్ పంచారు. యేసు రత్నం నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు శాలువాలు తో పూలమానాలతో ఘనంగా సత్కరించారు వారిలో గుంటూరు శాసనమండలి విప్ వైఎస్ఆర్సిపి గుంటూరు జిల్లా ఇంచార్జ్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దాల గిరిధర్ రావు ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మరొక శాసన మండల సభ్యులు జంగా కృష్ణమూర్తి మేయర్ కావటి మనోహర్ నాయుడు డిప్యూటీ మేయర్లు డైమండ్ బాబు, సజీల , మాజీ డిబేట్ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్ సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. :బి లిసీఎం జగన్ కు జీవితాంతం రుణపడి ఉంటానులి- ఈ సందర్భంగా తన నివాసంలో ప్రజా పాలన ప్రతినిధికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలో మాట్లాడారు బలహీన వర్గాల ప్రతినిధిగా శాసనమండలి సభ్యులుగా గౌరవించి ఇచ్చిన సీఎం జగన్ కు పాదాభివందనం చేస్తూ జీవితాంతం రుణపడి ఉంటానని, గతంలో పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిన కానీ నియోజకవర్గ ఇన్చార్జి తో పాటు రెండుసార్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కట్టబెట్టిన మనసున్న మనిషి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో శాసన మండల సభ్యులుగా ప్రధానంగా ఈ రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రతినిధిగా వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు కాకుండా పార్టీని బలోపేతం చేయటం కోసం అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా ఆయనకు హామీ ఇచ్చారు. నన్ను అభిమానించి ఆదరించిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నెరవేరిన పేట ప్రజల చిరకాల వాంఛ: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 ప్రజా పాలన ప్రతినిధి:దశా బ్దాలుగా జగ్గయ్యపేట పట్టణ ప్రజలు ఎదురు చూస్తు న్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మం డపం నిర్మాణము మార్గం సుగమం అయింది. 2009 లో శంకుస్థాపన జరిగి అనివార్య కారణాల చేత ఆగి పోయిన టిటిడి కళ్యాణ మండప నిర్మాణం ప్రభుత్వ విప్ సామినేని ఉ దయభాను కృషితో మరల నిర్మాణా నికి శ్రీకారం చుట్టారు టిటిడి కళ్యాణ మండపం స్థలం లో రాంకో సిమెంట్ వారి సహకారంతో పబ్లిక్ కాంట్రి బ్యూషన్ నిమిత్తం 37 లక్షల రూపాయల చెక్కును మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ మరియు వారి తనయులు సామినేని వెంకట కృష్ణ ప్ర సాద్ బాబుకి అందజేశారు. బిఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 2009 లో టిటిడి కళ్యాణ మండప నిర్మాణమునకు కోటి రూపాయలు మంజూరుకాక శంకుస్థాపన చేసి శిలాఫలకం వేయడం జరిగింది,అనివార్య కారణాల చేత టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం ఆగిపోవడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకా రం తో టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డినీ కలిసి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడమైనది దీనితో ఆయన స్పందించి రెండంతస్తుల భవన నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం తో పాటు చుట్టూ ప్రహరీ గోడకు 40 లక్షల రూపాయ లు మంజూరు చేయడం సంతోషదాయకమని అ న్నా రు టెండర్లు పిలిచిన అనంతరం 9 నెలలలో నిర్మాణం పూర్తిఅవుతుంది అని అన్నారు. ఈ నిధులు మంజూ రు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం అందిస్తున్న రాంకో సి మెంట్స్ యాజమాన్యం వారికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,వారు భవి ష్యత్తులో ఇదే విధంగా సహకారం అందిస్తారని ఆ కాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తు మ్మల ప్రభాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల వెంకట చలం,మార్కెట్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖ ర్,వైస్ తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ పసుపులేటి సుబ్రహ్మణ్యం,,టీటీడీ డీ ఈ ఈ నాగభూషణం, అసి స్టెంట్ ఇంజనీర్ జగన్మోహన్రావు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మాతృభాషలో మాట్లాడటంలో ఉండే సంతృప్తి ఇక ఏ భాషలో మాట్లాడినా రాదు: కలెక్టర్ రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్ : ప్రజాపాలన ఫిబ్రవరి 21:మాతృభాషలో మాట్లాడటంలో ఉండే సంతృప్తి ఇక ఏ భాషలో మాట్లాడినా రాదని, మాతృభాషలు మృతభాషలుగా మారిపోతున్న వేళ.. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం తప్పక ఆచరించి మన మాతృ భాష తేట తెలుగు తీయదనాన్ని అందరికీ తెలియ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం స్మృతి వనంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ, ముందుగా అందరికీ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భాష కేవలం భావాలు వ్యక్తం చేయడానికి ఉపయోగపడే సాధనమే కాదని, ఒక జాతి ఉనికిని, సంస్కృతిని మొత్తంగా జీవన విధానాన్నే పరిచయం చేస్తుందన్నారు. సమాజం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని అయితే, భాషలు క్రమేపి అంతరించిపోతున్నాయని భాష కనుక అంతరించిదంటే.. ఆ భాష మాట్లాడే సమూహం అంతరించినట్లేనని భావించాలన్నారు.‘ దేశ భాషలందు తెలుగు లెస్స’ అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని, తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు చెప్పారన్నారు. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలను నేర్చుకోక తప్పదని ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు కానీ, వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, వెలుగు ఫౌండేషన్ చైర్మన్ ఎన్. బాబు ( చందమామ బాబు ) తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.ఆర్ డి.యి.డి మహిళా కళాశాల లో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక కందుకూరి రాజ్యలక్ష్మి డి.యి.డి మహిళా కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలు సమర్పించి మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎమ్. విశాలాక్షి మాట్లాడుతూ మాతృభాషకు తొలిబడి తల్లిఒడేనన్నారు. మాతృభాషలేనిదే మానవజాతి మనుగడేలేదన్నారు. మాతృభాషలో విజ్ఞానం పెంచుకోవడం ద్వారా ఏ భాషలోనైనా ప్రావీణ్యత సంపాదించడం చాలా సులభతరం అవుతుందని తెలిపారు. కళాశాల సూపరింటెండెంట్ టి. ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించాలని, భాషకు భావవ్యక్తీకరణ ప్రధానమని అన్నారు. మాతృభాష తెలుగు గొప్పతనాన్ని కాపాడే విధంగా నడుచుకుంటామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. కళాశాల విద్యార్థిని కుమారి సోనీ తెలుగు తల్లి వస్త్రాలంకరణలో అలరించగా తెలుగు భాష గొప్పతనాన్ని డి.ఈ.డి విద్యార్థులు నృత్య రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ ఆపరేటర్ వేణు లత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విమర్శలకు తట్టుకోలేక దాడులు చేపించిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని రాజకీయాలకు అనవసరం



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన ఫిబ్రవరి 21:కొనకళ్ల నారాయణరావు ని మంగళవారం హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ..మనం భారతదేశంలో ఉన్నామా లేక నార్త్ కొరియా లో ఉన్నామా ? ఏంటి నియంత పరిపాలన ,నియంత ధోరణి అసలు భారత రాజ్యాంగ అమలులో ఉందా అని అయన విలేకరుల సమావేశంలో ప్రశ్నించినారు .అలాగే నిన్న గన్నవరం నియోజకవర్గం కార్యలయం మీద వైసీపీ నాయకులూ చేసిన దాడులను ప్రతిఘటిస్తూ .ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా ఈ వైసీపీ జగన్ మోహన్ రెడ్డి పాలన నిరంకుశంగా సాగుతుందని, ఈ నాలుగు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక మూలన అన్యాయాలు ఆకృత్యాలు కొనసాగుతున్నాయని ఎదురు తిరిగిన వారి మీద ఏదైతే వైసీపీ నాయకుల అనుచరులు ఉన్నారో వారు సామాన్య ప్రజలను ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసి వారి మీద దాడులకు పాల్పడుతున్నారని, ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల మీద దాడులు చేస్తా ఉంటే సామాన్య ప్రజలకు రక్షణ కరువైందని, ఒక ఫ్యాక్షనిస్ట్ సైకో పరిపాలనను ఈరోజు ఆంధ్ర రాష్ట్రం మొత్తం గమనిస్తుందని..పోలీసుల కళ్ళ ఎదుట ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమన్నారు. గన్నవరంలో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. టిడిపి కార్యాలయం పై దాడికి వెళుతున్న వైసీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకోలేకపోయారన్నారు. దాడులు చేస్తున్న వారిని నిలువురించే ప్రయత్నం కూడా చేయలేదు అన్నారు. పోలీసులు సీరియస్ గా వ్యవహరించి ఉంటే టిడిపి కార్యాలయం పై దాడి జరిగి ఉండేది కాదన్నారు. వైసీపీ నేతల దురాగతలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు ,నాయకులూ పాల్గొన్నారు

## నేటి నుంచి శ్రమల కాలాలు. ఉపవాస కూడికలు 40 పాస్టర్ సంతోష్ కుమార్



గోకవరం ప్రజా పాలన పిబ్రవారి 21: నేటి నుంచి శ్రమలు కాలాలు మొదలయ్యాయని రంప ఎర్రం పాలెం గ్రామ బైబిల్ మిషన్ సంఘం కాపరి దైవజనులు రేవరెంట్ ఎం సంతోష్ కుమార్ అన్నారు. 40 రోజులపాటు క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉ పవాసం ఉంటూ రోజంతా దేవుని ఆరాధిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిస్తారని సంతోష్ కుమార్ చెప్పారు. గుడ్ ఫ్రైడే మంచి శుక్రవారం అదే రోజు యేసు ప్రభువుకు సిలువ వేయడంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు యేసుక్రీస్తు సిలువ పైనే ఉండడంతో అదే రోజు క్రైస్తవులంతా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు కన్నీటి ప్రార్థనలు చేస్తూ భక్తితో ఏసుప్రభువును ఆరాధిస్తారు. మరలా ఏసుక్రీస్తు సమాధి నుంచి లేచి భూమిపైకి పునః ప్రారంభించడంతో ఈస్టర్ పండుగను ఎంతో ఘనంగా క్రైస్తవులు జరుపుకుంటారు. పాపుల కోసం యేసు బతికి వచ్చాడని అందరి నమ్మకం సిలువపై ఏడు మాటలు చెప్పిన యేసు గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవుల ఏడు మాటలు కన్నీటితో జ్ఞానిస్తారు. ప్రతిరోజు 40 రోజులపాటు రంప ఎర్రంపాలెం గ్రామంలో మరనాత మహిమ మందిరంలో రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని సంఘ కాపరి రెవరెండ్ ఎం సంతోష్ కుమార్ చెప్పారు.

# ఫ్యాక్షన్ రాజకీయాలు సీఎం జగన్ కు అలవాటే కదా..

## వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే....గోరంట్ల



రాజమహేంద్రవరం:ప్రజా పాలన ప్రతినిధి:జగన్ సారధ్యంలో జంగిల్ రాజ్యం.ప్రజా తిరుగు బాటు తప్పదు. సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో అరాచకాలు జరుగుతున్నాయి అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ముందుగా నందమూరి వారసులలో ఒకరైన తారక రత్న మృతి చాలా విచారకరం అని వారిని కాపాడెందుకు విశ్వ ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు అని ఉజ్వల భవిష్యత్తు ఉన్న మనిషిని కోల్పోవడం బాధాకరం అని వారి ఆత్మకి శాంతి చేకూరాలని గోరంట్ల అన్నారు. వైసిపి వారు తారక రత్న మృతి విషయంలో మానవత్వం లేని పశువులుగా మాట్లాడుతున్నారు అని లక్ష్మీ పార్వతి లాంటి వారు బుద్ధి జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు అని శవాలుపై చిల్లర రాజకీయాలు చేసే ఘనత ఒక వైకాపా పార్టీకే చెందుతుందని అలాగే రాష్ట్రంలో రాక్షస విధానాల్లో అధికార ప్రభుత్వ నాయకులు భయానక పరిస్థితులు తీసుకొస్తున్నారని దానికి నిదర్శనం నిన్న గన్నవరం లో జరిగిన సంఘటనలు అని గోరంట్ల అన్నారు. వల్లభనేని వంశీ టిడిపిలో గెలిచాడు. ఇపుడు వైసీపీలో రౌడీయిజం చేస్తున్నాడు అని కొన్ని రోజుల్లో ఆ నియోజక వర్గంలో అతను అడ్రస్ లేకుండా పోతాడు అని ముఖ్యమంత్రి జగన్ అండ చూసుకొని ఎగిసిపడుతున్న కొడాలి నాని, వల్లభనేని వంశీ ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలని రాబోయే రోజుల్లో వారి పతనం ఖాయం అని గోరంట్ల హెచ్చరించారు. అలాగే ఫ్యాక్షన్ రాజకీయాలు సీఎం కు అలవాటు అని బాబాయి హత్య ఘటనలోఈ సీఎం సమక్షంలో న్యాయం జరగదని తెలిసి తన చెల్లెలు సీబీఐ నీ ఆశ్రియించింది.రాష్ట్రంలో రోజుకో ఒక మర్డర్ జరుగుతుంది. అని ఆంధ్ర రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలు ఉవ్వెత్తున జరుగుతున్నాయి అని ప్రతిపక్షాలను వైఎస్ఆర్ నాయకులు చంపుతున్నారు,అని పోలీసు వ్యవస్థ ఇంత మౌనంగా ఉండడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని, పోలీసులు చేత రోడ్డుపై బైఠాయించి ధర్నాలు చేయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని గోరంట్ల ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, మార్ని వాసు, బొప్పన నానాజీ, మట్టా శ్రీను, బొప్పన శ్రీను, కోటిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అరాచకం



నరసాపురం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వ అసమర్థ పరిపాలనను ప్రజలలోకి తీసుకు వెళుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నరసాపురం మండలం బియ్యపుతిప్ప గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా రామరాజు, రామ్మోహన్ నాయుడు లు మాట్లాడుతూ రాష్ట్రంలో తాడేపల్లి ప్యాలస్ ఆదేశాలతో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారని అరాచక, అనాగరిక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డిని ప్రశ్నిస్తే బీసీలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ రాక్షసత్వం గన్నవరంలో జరిగిన సంఘటనతో మరోసారి బట్టబయలైందని వారు అన్నారు. బాధితులపైనే కేసులు పెట్టడం సైకో పాలనుకు నిదర్శనమని గన్నవరంలో కళంకిత పోలీసు అధికారులు దగ్గరుండి తేదేపా కార్యాలయంపై దాడి చేయించారని జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ చట్టం, సెక్షన్ 307 దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. వల్లభనేని వంశీ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీసీ సామాజిక వర్గానికి చెందిన తెదేపా నేత బొంతు చిన్న ఖండించగా బొంతు చిన్నా కుటుంబంపై, గన్నవరం తెదేపా కార్యాలయంపై వంశీ తన రౌడీ మూకలతో విచక్షణ రహితంగా దాడి చేయించి బీభత్సం సృష్టించి ప్రజలను భయ బ్రాంతులకు గురి చేశారని పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను విచక్షణ రహితంగా కొట్టి తిరిగి తెదేపా నేతలపై కేసులు పెట్టడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. బీసీ నాయకుడు చిన్న వీర వెంకట గురుమూర్తిపై దాడిచేసి అక్రమ కేసులు పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, అందే రామకృష్ణ, శంకరపు వెంకటేశులు, గుత్తుల రాధాకృష్ణ, మల్లాడి నరసింహస్వామి, సంగాని నరసింహారావు, సంగాని సూర్యనారాయణ, తిరుమాని పెద్దిరాజు, వాతాడి జగన్నాథం, ఒడుగు రాధాకృష్ణ, జయరాం, దొంగ పద్మారావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైన్ పూడికతీత పనులకు రూ 6.80 లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్శు శుక్లా



అమలాపురం పిబ్రవరి21 ప్రజాపాలన ప్రతినిధి. :అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం పరిధిలో మురుక కాలువ పూడికతీత పనులకు స్దానిక జిల్లా కలెక్టర్ 6.80 లక్షలు మంజూరు చేసారు.సెంట్రల్ గోదావరి డెల్టాలో ఒకటైన చంచుల మైనర్ డ్రైన్ 1400 ఎకరాల పరివాహక ప్రాంతాన్ని కలిగి అల్లవరం మండలం బెండమూరిలంక వద్ద పంచనది మీడియం డ్రైన్ లో కలుస్తుంది తద్వారా ముంపు నీటిని గోదావరి నది లో ఖాళీ చేస్తుంది. ఈ డ్రైన్ పూడిక కు గురికావడం వలన బెండమూరి లంక లోని ఆయకట్టు వర్షాకాలంలో ముంపునకు గురై ఆయకట్టు దారులకు నష్టం కలిగిస్తుంది .గతంలో ఈ డ్రైన్ పూడికతీత పనులు వివిధ కారణాల చేత జరగలేదు. ఇప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలోని వివిధ డ్రైన్ల పూడికతీత పనులు చేపడుతున్నామని ,వ్యవసాయ భూములు మరియు బెండమూరిలంక గ్రామం ముంపునకు గురికాకుండా పూడికతీత పనులకు ఓఎన్జిసికార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద 6,88,157 రూపాయలు పరిపాలన అనుమతులు మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ పనులకు కార్యనిర్వాహక ఇంజనీర్ డ్రైన్ డివిజన్ కాకినాడ వారిచే టెండర్స్ పిలవబడి పనులు మొదలయ్యాయన్నారు. చంచుల మైనర్ డ్రైన్ లో పూడిక తీయడం వల్ల డ్రైన్ సామర్థ్యం పెరిగి ఆయకట్టు నుండి ప్రవహించే ముంపు నీరు వేగంగా వెనక్కి తగ్గి వర్షాకాలంలో పంటకు నష్టం వాటిల్లదని ఈ పనుల వలన అల్లవరం మండలంలో 1400 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ ఈ సందర్భం గా తెలిపారు.

## ఎస్సి కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి



కారంపూడి...ఫిబ్రవరి21...ప్రజాపాలన... ప్రతినిది :దళితుల అభ్యున్నతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క ముఖ్యఉద్దేశమని మాచర్ల ఎమ్మెల్యే పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అన్నారు. మంగళవారం కారంపూడిలోని ఎస్సి కాలనీ నందు నూతనంగా నిర్మించనున్న ఎస్సి సంఘం కమ్యూనిటీ హాల్ మరియు కళ్యాణమండపం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తున్నారని అయన అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో దళితుల అభ్యున్నతే తన లక్ష్యమని ఈ నేపథ్యంలో కారంపూడిలోని ఎస్సి సంఘం వారికి కమ్యూనిటీ హాల్, కళ్యాణమండపం నిర్మించుకోవటానికి స్థలాన్ని కేటాయించటం జరిగిందని త్వరలోనే వీటి నిర్వహణకు ప్రభుత్వం ద్వారా సహాయం అందిస్తానని అయన అన్నారు. ప్రతిఒక్క పేదవాడికి నవరత్నా పథకాలు అందేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ముఖ్యంగా సచివాలయ కన్వినర్లు విశేషంగా కృషిచేయాలనీ ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కారంపూడి చేరుకున్న పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ని ఎస్సి సంఘం కులస్తులు, వైసీపీ నాయకులు స్వాగతం పలికి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎమ్మెల్యే పర్యటన సందర్బంగా కారంపూడి సిఐ దార్ల. జయకుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అంతరగడ్డ. ఏసోబు, కడియం. భూషణం, మిద్దెపోగు. చినపున్నయ్య, ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, సీనియర్ నాయకులు షేక్. అక్బర్, సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, బొమ్మిన. అల్లయ్య, పాతూరి. రామిరెడ్డి, కొంగర. సుబ్రహ్మణ్యం, కోమెర. పిచ్చయ్య, మందల. అంజిరెడ్డి, చిరుమామిళ్ల. రామకృష్ణయ్య, పంగులూరి. వెంకటనరసయ్య, ఒప్పిచర్ల మాజీ సర్పంచ్ రామాదేని. అంజయ్య, సురే. అంకారావు, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, చింతల. శ్రీనివాసరావు, సచివాలయ కన్వినర్ సుదర్శన్, కాల్వ. ప్రభుదాసు, కారాలపాటి. సుబ్బారావు, గుండా. శ్రీనివాసరావు, మర్రి. శేషయ్య, సురే. సుబ్రహ్మణ్యం, మండల సచివాలయ కన్వినర్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, చినకొదమగుండ్ల వీరారెడ్డి, కాలే. రాంబాబు, నందిగం. ఇశాక్, మిద్దెపోగు. ప్రవీణ్, పంచాయతీ వార్డ్ సభ్యులు కాల్వ. మౌనిక, కోరే. సత్యం, కోమెర. కొండలు, అంజి, గాడిపత్రి. పూర్ణ, ఉన్నం. గిరి, చిరుమామిళ్ల. శ్రీకాంత్, బత్తిన. వెంకయ్య, చింతపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, గుండెబోయిన. శివ, కాల్వ. కోటేశ్వరరావు, అంతరగడ్డ. సుబ్బారావు , సోషల్ మీడియా మండల కన్వినర్ జక్కిరెడ్డి. నాగిరెడ్డి, వైసీపీ నాయకులు తెప్పల. వెంకటరామిరెడ్డి,తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రౌడీ పాలన కొనసాగుతుంది: జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధికాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 21: అరాచకత్వం రాక్షసత్వం చేస్తూ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి గన్నవరం ఘటనతో రుజువైందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి రౌడీ పాలన కొనసాగిస్తున్నాడని వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని లా అండ్ ఆర్డర్ ను వైసీపీ ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుందన్నారు. నిన్న గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై స్థానిక వైసీపీ రౌడీ మూకలు దాడి చేసి, టీడీపీ కార్యకర్తలను గాయపరచరచటం దుర్మార్గమైన చర్య అని, వైసీపీ నేతలు దాడి చేస్తే టీడీపీ నేతల పై కేసులు పెట్టటం ఏంటని ప్రశ్నించారు. బీసీ నేత దొంతు చిన్నపై దాడి చేసి ఇంట్లో సామాన్లు పాడుచేసి మహిళలపై బెదిరింపు లకు దిగడం వైసిపి రాక్షసత్వానికి నిదర్శనంగా కనపడిందని మొన్న అనపర్తిలో పోలీసులను అడ్డు పెట్టుకొని చంద్రబాబు పర్యటనను అడ్డుకోవటం, యువగళం పాదయాత్రలో అడ్డంకులు సృష్టించటం, రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకర పాలన చేస్తుందన్నారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకునే ఇలాంటి దాడులకు పాల్పడుతుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల మంచి అధిక మొత్తంలో డబ్బులు వసూచేసి సంకల్ప సిద్ధి చిట్ ఫండ్స్ పేరుతో 1100 కోట్ల రూపాయలు వల్లభనేని వంశీ ఆయన అనుచరులు చేసిన మోసాలను బయటపెట్టినందుకే ఈ రకమైన దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన ఆక్రమార్కులను ఇప్పటికీ పట్టుకోకపోవడం పోలీసుల వైఫల్యం అని రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న బీసీ నేతలు అచ్చంనాయుడు, కొల్లు రవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు వంటి నేతలపై పోలీస్ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులు తమకు రావలసిన వేతనాలు సకాలంలో అందించాలని కోరుతుంటే వారిపై కూడా కేసులు పెట్టి వేధిస్తున్న ఈ ప్రభుత్వ రాక్షస పరిపాలన కు నిదర్శనమని ఆయన తీవ్రంగా దాడులను ఖండించారు.

## మొగల్తూరులో జనంలోకి జనసేన



మొగల్తూరు, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : జనంలోకి జనసేన12వ రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం సత్రవపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ఇంటింటికీ తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజలు నాయకర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లాటి గోపికృష్ణ, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, కొట్టు రామాంజనేయులు, పోలిశెట్టి నళిని, దూది బాబు, బొక్కా చంటి, అయితం చిన్ని, ఉప్పులూరి రాంబాబు, పిప్పళ్ల సత్య, నల్లి నాగరాజు, లక్కు బాబి, కడలి త్రిమూర్తులు, పులపర్తి రాంబాబు, బళ్ల హనుమంతు, ఆలపాటి మోహన్, చికటపు నాగబాబు, బంగారు సురేష్, అడ్డాల ఏడుకొండలు, వాటాల దుర్గారావు మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## నల్లమోతు వారి పాలెంలో క్రైస్తవ ప్రార్ధన మందిరం ధ్వంసం



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 21: మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఏమినేని ప్రసాద్ వారి ఇంట్లో 9 నెలల నుంచి ప్రతి ఆదివారం రాత్రిపూట 2 రెండు గంటలు ప్రేయర్,జరుపుకుంటున్నారు. ప్రజలు ఎవరికి ఇబ్బంది లేకుండా జరుపుకుంటూన్నారు. కేవలం ప్రార్ధన జరుగుతుంది అనే ద్వేషంతో అక్కడ నివసిస్తున్న కాటూరి నాగ మురళి, వేమినేని శివశంకర్ వీరిద్దరూ కలిసి ప్రార్థనకు వచ్చిన ప్రతి ఒక్కరిని కులం పేరుతో తిడుతూ ఉంటారు. ఇద్దరు కలిసి కర్లపాలెం ఎమ్మార్వో దగ్గర కంప్లైంట్ చేశారు. ఇద్దరినీ పిలిపించి గొడవలు పడకూడదని ఎమ్మార్వో మాట్లాడారు. నాలుగు రోజు తరువాత నిన్న సోమవారం రాత్రి 10 గంటలకు.1 కాటూరి నాగ మురళి,2 ఏమి నేని శివశంకర్, 3 కోసూరి శ్రీను, 4 సూరగాని వీర్లంకయ్య. వీరు నలుగురు కలిసి రాత్రి 10 గంటలకు ప్రార్థనలు నడుపుతున్నరని కారణముతో వారు ఇంటి దగ్గర లేని సమయంలో వారి ఇంటిని ధ్వంసం చేయడం జరిగింది. స్థలానికి సంబంధించిన ఏమి నేని ప్రసాద్, ఈ విషయం తెలుసుకొని వచ్చిఅడ్డుకోగా నీకు చేతనైనది చేసుకో ఇక్కడ ప్రార్థనలు జరగటానికి వీల్లేదు అని అతని నెట్టి నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరించారు. దీనిపై క్రైస్తవ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రార్థనా మందిరాలు ధ్వంసం చేయటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పెద్ద ఎత్తున క్రైస్తవులు, దళితులు నల్లమోతువారిపాలెం చేరుకొని ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు అక్కడే కూర్చుంటాము అని తెలియజేస్తున్నారు.

## గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై కార్యకర్తల పై దాడి అమానుషం

**తీవ్రంగా ఖండించిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు**



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి21: గన్నవరంలో వై.సీ.పీ కార్యకర్తలు రెచ్చిపోయి రాడ్లు, కర్రలతో టీ.డీ.పీ కార్యకర్తలపై దాడి చేసి కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసి, కార్లు పై పెట్రోల్ పోసి దహనం చేసి, టిడిపి కార్యకర్తలపై రాళ్ల వర్షం కురిపించి అంతటితో ఆగకుండా టి.డి.పి నేత పట్టాభి పైన , టిడిపి రాష్ట్ర కార్యదర్శి బీసీ నేత దొంతు చిన్న పైన దాడిని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు. జగంపేట మండలం రామవరం తన స్వగృహంలో మాట్లాడుతూరాష్ట్రంలో పోలీసు శాఖ తీరు చూస్తుంటే వై.సీ.పీ.లో విలీనం చేశారని వై.సీ.పీ. గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ నిచ్చినట్లు అనుమానంగా ఉందని. గూండాలు దాడి చేస్తూ ఉంటే పోలీసులు మౌనం గా చూస్తున్నారు. అక్కడున్న రౌడీ మూకలు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్, కంప్యూటర్లు , అద్దాలు పగులగొట్టి పలు వాహనాలకు నిప్పు పెట్టినా సరే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. దొంతు నాని ఇంటికి మరణాయుధాలతో వెళ్లి చంపుతామని బెదిరించారు. పట్టాభిని రాత్రంతా పోలీసులు ఇబ్బందులకు గురి చేయడాన్ని భరత్ తీవ్రంగా ఖండించారు. వల్లభనేని వంశీ టి.డి.పి పార్టీ నుండి గెలిచి ఎమ్మెల్యే అయ్యి ఇప్పుడు వై.సీ.పీ రంగు పులుము కొని అరాచకాలు సృష్టించడానికి సిగ్గుండాలని, రాష్ట్రంలో టి.డి.పి.కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అనగ తొక్కలని చూస్తున్నారనీ అది వై.సి.పి వల్ల జరిగే పని కాదని, నిన్న దాడి చేసిన వారిపై నాన్ బెయిల్బుల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని , లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చేపడతామని వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు మండపాక సూర్యనారాయణ(పెద్ద కాపు), మొగిలి బోరయ్య, అడబాల పెదబాబు, మండపాక పెద్ద, బొల్లి నాగేశ్వరరావు, అడబాల సూరిబాబు, మండపాక సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.

## జగనన్న కాలనీలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల ఫిబ్రవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని దీక్ష కాలేజీ నుండి జగనన్న కాలనీకి మండల పరిషత్ నిధులు రూ.12 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు మంగళవారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మలక్ బషీర్, గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బా బు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, ఈవో రవికుమార్, వార్డు సభ్యులు, పలువురు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత రీత్యా ముందస్తు చర్యలో భాగంగా అంకేం సురేష్ అరెస్టు



జి.కొండూరు:ఫిబ్రవరి 21:(ప్రజాపాలన న్యూస్): గన్నవరంలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై,దాడి చేసి ధ్వంసం చేశారనే,సంఘటనపై,తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమం పిలుపునివ్వడంతో,పలు ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు గన్నవరం తరలి వెళుతుండటంతో ముందస్తు, శాంతి భద్రతల రీత్యా జి.కొండూరు ఎస్సై ధర్మరాజు,తన సిబ్బందితో కలిసి తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ కొంతమంది తన అనుచరులతో గన్నవరం వెళ్తున్నాడనే సమాచారంతో,ముందస్తుగా చెవుటూరులోని మామిడి తోటలో ఉన్నటువంటి అంకేం సురేష్ ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంకేం సురేష్ మాట్లాడుతూ, సోమవారం గన్నవరంలో జరిగిన సంఘటన అమానుషమైందన్నారు. పోలీసుల సమక్షంలోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయమును ధ్వంసం చేయటం,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసే దురాగతలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## చంద్రబాబుకు ప్రజాదరణపై వైసీపీలో వణుకు: తోట సీతారామలక్ష్మి.



భీమవరం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు వస్తున్న ప్రజాధారణపై వైసీపీలో వణుకు ప్రారంభమైందని ప.గో.జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి ఒక పత్రికాప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు, లోకేశ్ పర్యటనలను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులచే కుట్ర పన్నుతోందని వైసీపీ బెదిరింపులకు భయపడే వాళు లేరని టీడీపీని బెదిరించే ప్రయత్నాలు మానుకోవాలని ఆమె హితవు పలికారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాస్పందన చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని చంద్రబాబు పర్యటనలో లైట్లు ఆపేసినా ప్రజలు సెల్?ఫోన్ లైట్లు వెలిగించి చంద్రబాబును తీసుకెళ్లారని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యేల అనాగరిక అరాచకాలపై ప్రశ్నించడం తప్పా అరాచకాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. దాడులపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన తెదేపా నేత పట్టాభిను అదుపులోకి తీసుకొని కనిపించకుండా చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కాదా అని ఆమె ప్రశ్నించారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసీపీ టెర్రరిస్టుల దాడిని ఖండిస్తూ టీడీపీ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని జగన్ గుర్తుంచుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఏదైనా ఘటన జరిగితే బాధితులపైనే తిరిగి కేసులు పెడుతున్నారని వైసీపీ అరాచక పాలనను ప్రజలు గమనిస్తూ తగిన బుద్ధి చెప్పనున్నారని ఆమె పేర్కొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే గ్రంధి



వీరవాసరం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మూడు కుటుంబాలకు చెందిన పడవల సత్యనారాయణ, పడవల దాసు, పొలమూరు నాగరత్నంలు నిరాశ్రయులు కావడంతో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రమాదం ఏవిధంగా జరిగిందని ఆయన ఆరా తీశారు. అనంతరం బాధిత కుటుంబాలకు రూ 15 వేల చొప్పున 45 వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు గృహాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాటిక విజయనిర్మల, మండల పార్టీ అధ్యక్షులు, బొబ్బనపల్లి గ్రామ సర్పంచ్ గూడూరి ఓంకార్, వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, రావి పాండురంగారావు, దత్తల శేఖర్, ముద్రగల్ల యేసురాజు, యర్రంశెట్టి సత్యనారాయణ, ఏలూరు పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దీపాలు పుస్తకావిష్కరణ



హైదరాబాద్: 336 మంది తెలంగాణ మహనీయుల జీవిత చరిత్రలను ఒక దగ్గర చేర్చి తెలంగాణ దారి దీపాలు పేరుతో బృహత్ గ్రంధాన్ని వెలువరించిన సంపాదకుడు ఘంటా జలంధర్ రెడ్డి మంగళవారం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ కు అందజేశారు ఆనాటి తరం యోధుల జీవిత విశేషాలను బృహత్ గ్రంధంగా ముద్రించిన జలంధర్ రెడ్డిని ఈ సందర్భంగా జూలూరు గౌరీ శంకర్ అభినందించారు

## రెడ్డిగూడెం మండలం మద్దుల పర్వలో గడప, గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్




జి.కొండూరు:ఫిబ్రవరి 21:(ప్రజాపాలన న్యూస్):మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా,రెడ్డిగూడెం మండల మద్దుల పర్వ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు గ్రామ ప్రజలు,మహిళలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో, ఎమ్మెల్యే వెంట,గడప,గడపకు నడవగా,అదే రెట్టింపు ఉత్సాహంతో ఎమ్మెల్యే వసంత ప్రతి గడపకు వెళ్తూ,నాటి ప్రభుత్వ హయాంలో అమలు జరిగిన సంక్షేమ పథకాలు గురించి-నేడు ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయంలో అమలు జరుగుతున్న సంక్షేమ ఫలాలు గురించి ప్రతి ఒక్కరికి విపులంగా వివరిస్తూ,ముందుకు సాగారు. ఈ సందర్భంగా మద్దుల పర్వ గ్రామంలోని "ఓ గడపకు వెళ్ళగా,ఆ ఇంటికి తెలుగుదేశం పార్టీ జెండా కట్టి ఉన్నప్పటికీ,ఆ ఇంటి నివాసితులతో ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ,మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అని ప్రశ్నించారు?ఈ సందర్భంగా ఆ ఇంటి నివాసితులు పార్టీలకు-అతీతంగా,మాకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని నివాసితులు" తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత తెలుగుదేశం పార్టీ అయినవారైనా, సరే హర్హత ఉంటే,సంక్షేమ పథకాలు,ప్రతి వారి ఇంటికి అందుతాయని తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు అమలు పరచడం జగనన్నకేసాధ్యపడిందని,పార్టీలకు,పదవులకు,మతాలకు కులాలకు,అతీతంగా హర్హతతో ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని,ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు నివేశిన స్థలాలకు మట్టి తోలించి నిర్మాణాలు చేయించండి మహాప్రభో!

**కుక్కల శ్రీనివాసరావు విన్నవం**



జి.కొండూరు:ఫిబ్రవరి 21:(ప్రజాపాలన న్యూస్):మండల కేంద్రమైన జి.కొండూరులో మంగళవారం తెలుగుదేశం పార్టీ యువ నేత కుక్కల శ్రీనివాసరావు పత్రికా ముఖంగా మాట్లాడుతూ,రాష్ట్రానికి గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నటువంటి జోగి రమేష్ సొంత నియోజకవర్గమని చెప్పుకునే,మైలవరం నియోజకవర్గానికి ఎన్ని గృహాలు నిర్మించారని, శ్రీనివాసరావు ప్రశ్నించారు?తాను మైలవరం నియోజకవర్గానికి స్థానికుడని,టికెట్ ఇస్తే 2024 సంవత్సరంలో పోటీ చేస్తానని,తన వర్గీయులతో పదే-పదే చెబుతుండటం,మీకు ఎంతవరకు సబబు అంటూ,ముందు మైలవరం నియోజకవర్గంలో మంత్రిగా అభివృద్ధి జరపకుండా ప్రచారాలు చేసుకోవడం ఎంతవరకు సబబు అంటూ,శ్రీనివాసరావు ఆవేదన చెందారు. ప్రస్తుత ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పార్టీలకు-అతీతంగా సంక్షేమ ఫలాలను అమలు పరుస్తుండటంతో పాటు,ప్రొక్లైన్ తో డ్రైనేజీలు,కాలువలు,రహదారులను,శుభ్రపరుస్తూ గ్రామ ప్రజలకు మేలు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి గృహ నిర్మాణ శాఖా మంత్రిగా,ఉన్న జోగి రమేష్ తన సొంత నియోజకవర్గం అని చెప్పుకునే,మైలవరం నియోజకవర్గా పరిధిలోని జి.కొండూరులో సుమారు 450 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి సంవత్సరాలు కావస్తుందని,కానీ ఆ స్థలాలలో,ఒక్క గృహం కూడా నిర్మించలేదని,కనీసం ఇప్పటివరకు ఆ స్థలాలకు మట్టిని కూడా తోలలేదని,గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నటువంటి జోగి రమేష్ ఏమి చేస్తున్నట్లు,అంటూ శ్రీనివాసరావు ప్రశ్నించారు?మైలవరం నియోజవర్గం తన సొంత నియోజకవర్గమని పదే-పదే చెప్పుకోవడం కాదని,ఇప్పటికైనా జోగి రమేష్ స్థానిక ఎమ్మెల్యే వసంత తో కలిసి జి.కొండూరులో స్థలాలకు వెంటనే మట్టిని తోలించి,త్వరితగతిన నివాసాలు నిర్మించేటందుకు కృషి చేయాలని,గ్రామ ప్రజలు కోరుతున్నట్లు కుక్కల శ్రీనివాసరావు కోరారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం..



సత్తెనపల్లి :ప్రజాపాలన ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండగానే వైఎస్ఆర్సిపి అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పనిచేస్తుందని, సుశితులైన సైన్యం ఇందుకు సమర్ధవంతంగా పనిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు లిఅంబటి రాంబాబులి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులను, నాయకులను పార్టీని, గృహసర్దులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పనిచేసి గత మూడేళ్లలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరత ఉందన్నారు. మార్చి నెల 18వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లే కార్యక్రమం ప్రారంభమవుతుందని అందుకు అందరు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని మీరు గమనించాలన్నారు. ప్రజలకు ఇదే మీరు వివరించాలన్నారు. మన వాలంటీర్ల వ్యవస్థను విమర్శించిన తెలుగుదేశం పార్టీ కూడా కుటుంబ సాధికారత సారధి పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటుదన్నారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినట్లుగానే తెలుగు రాని తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా లోకేష్ కూడా పాదయాత్ర చేస్తున్నారని అయితే పెద్దగా స్పందన లేదని విమర్శించారు. అనంతరం గృహ సారధులు ఇంటింటికి వెళ్లి చేయాల్సిన పనితీరును వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రెంటపాళ్ళ, భట్లూరు, గుజ్జర్లపూడి, పెద్దమ్మక్కెన గర్నెపపూడి, కట్టమూరు, గోరంట్ల గ్రామాల నుంచి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. సమావేశంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి , ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్ బి, జడ్పిటిసి సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, జే సి ఎస్ మండల ఇన్చార్జి చిలకా జైపాల్, కర్లకుంట్ల వెంకటేశ్వర్లు,, నందిగం ఎలమంద ,మందడపు పృథ్వీరాజ్ , గాబ్రియేల్ ,స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## 114వ రోజు అన్న క్యాంటీన్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు




బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 21: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 114వ రోజు ఆస్ట్రేలియా లో ఉండే బాపట్ల చెందిన శ్రీ కర్పూరపు కౌండిన్య కృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా సందర్భంగా వారి తండ్రి గారైన కర్పూరపు వేణు గోపాలరావు అందించిన సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి సౌజన్యంతో నిరుపేద నూతన వధూవరులకు బంగారు తాళిబొట్లు పంపిణీ



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం శుభసందర్భంగా సుమారు 63 మంది నిరుపేద నూతన వధూవరులకు గౌ %మీాూ% శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి బియ్యపు నూతన వస్త్రాలు,బంగారు తాళి బొట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మరియు బోర్డు సభ్యులు,గుమ్మడి బాలకృష్ణ,లోకేష్ యాదవ్, సుమతి, సునీత సింగ్,సాగిరా బి, మున్నా, జయ శ్యామ్,కృష్ణ,చంద్ర,కంట ఉదయ్ కుమార్,నందా,హరీ, సుబ్బరాయులు,లక్ష్మి పతి, రవి,కొల్లూరు హరి నాయుడు,మొదుముడి రవి,గణేష్,మని,కల్యానమ్మ,విజయ లక్ష్మి,దేవి అలాగే పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన్నెరెడ్డి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరవనీయులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకి సన్మానం:



శ్రీకాళహస్తి, ప్రజాపాలన ప్రతినిది :వన్నెరెడ్డి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా %మీాజ% అభ్యర్థి అయిన రష్ హాస్పెటల్స్ అధినేత ప్రజానాయకులు గౌరనియులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కి ఘనంగా సన్మానం చేయడం జరిగిందని వన్నెరెడ్డి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియెజకవర్గం లో 50 వేలకు పైగా ఓట్లు ఉన్నటి వంటి వన్నెకులక్షత్రియులను(వన్నెరెడ్డి, పల్లెరెడ్డి) దృష్టిలో పెట్టుకొని వన్నెకులక్షత్రియులు అయినటువంటి ప్రజనాయకులు గౌరనియులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా %మీాజ% అభ్యర్థిగా ప్రకటించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారికి మరియు %మీాజ% రావడానికి తోడ్పడిన శ్రీకాళహస్తి నియెజకవర్గం %మీాూ% గౌరవనీయులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి వన్నెరెడ్డి యువజన సేవా సంఘం తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వన్నెరెడ్డి సేవా సంఘం ఏర్పేడు మండల అధ్యక్షులు వినోద్,హనుమంత్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల లో తొలగించిన వైఎస్ఆర్ విగ్రహాన్ని పెట్టాలని నిరసన



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 21:పట్టణంలోని అదే స్థానం లో మార్చ్ 11 న వైఎస్సార్సీపీ అవుర్భావ వేడుకలలో భాగంగా వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు : ఎంపీటీసీ తాండ్ర సాంబశివ రావుబాపట్ల జిల్లా బాపట్ల పట్టణం లోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర స్వయానా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిస్కరింపబడిన దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించటం చాలా హేయమైన చర్య. జిల్లా హెడ్ క్వార్టర్ గా ఉన్నటువంటి బాపట్ల పట్టణం నడిబొడ్డులో టీడీపీ నాయకులు రెండు %చీ=% విగ్రహాలు పెట్టుకుంటే మరి పట్టణంలో ఉన్నటువంటి ఒకే ఒక్క వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించి పట్టణానికి బయట పక్కన పెట్టడాన్ని తీవంగా ఖండిస్తూ, తిరిగి మున్సిపల్ ఆఫీస్ దగ్గర లోనే వైఎస్ఆర్ విగ్రహాన్ని నెలకొల్పాలని వచ్చే నెల మార్చ్ 11 న ఉదయం పది గంటలకు వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలగించిన వైఎస్ఆర్ విగ్రహం స్థానంలోనే వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించే కార్యక్రమం అదేవిధంగా బాపట్ల పట్టణాన్ని జిల్లా కేంద్రంగా బాపట్ల ను జిల్లా గా చేసిన జగన్ మోహన్ రెడ్డి కి నిజమైన ధన్య వాదాలు.

## సి.ఎస్.ఐ చర్చి పునః నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



జుజ్జూరు ఫిబ్రవరి 21 ప్రజా పాలన ప్రతినిధి:మండలపరిధిలోని కొణతాలపల్లి గ్రామంలో సి.ఎస్.ఐ సీయోను ప్రార్థన మందిరం పునః నిర్మాణానికి శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు దైవ సేవకులతో కలిసి మంగళవారం శంకుస్థావన నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంద్రు సౌ జన్య, నర్సిరెడ్డి, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి అమ ర్లపూడి కీర్తి సౌజన్య, ఎంపీటీసీ సభ్యులు, మందిర సంఘస్తులు, దైవజనులు పాల్గొన్నారు.

## అల్లు శిరీష్ ప్రయత్నాలు అస్సలు ఆగట్లేదు



అల్లు ఫ్యామిలీ నుంచి అల్లు అర్జున్ పాన్ ఇండియా లెవల్ లో ఏ రేంజ్ లో సక్సెస్ అయ్యాడో అందరికి తెలిసిందే. మెగా ఫ్యామిలీ బ్రాండ్ తో టాలీవుడ్ లోకి వచ్చిన బన్నీ చాలా తక్కువ సమయంలోనే తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకున్నాడు. ఇప్పుడు తన ఫ్యాన్స్ ని మెగా అభిమానులతో సపరేట్ చేసి బన్నీ ఆర్మీ అని పిలుచుకుంటున్నాడు. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ బ్రాండ్ ఇమేజ్ తో హీరోగా టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన వాడు అల్లు శిరీష్.ఇక అన్న తరహాలో కాకుండా కాస్తా కొత్తగా తన బాడీ లాంగ్వేజ్ కి సెట్ అయ్యే కథలని ఎంపిక చేసుకుంటూ అల్లు శిరీస్ సినిమాలు చేస్తున్నారు. గౌరవం అనే సినిమాతో హీరోగా పరిచయం అయిన అల్లు శిరీష్ ఇప్పటి వరకు తనకంటూ సొంత మార్కెట్ అయితే క్రియేట్ చేసుకోలేకపోయాడు.అయితే గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద బ్యానర్ అండ ఉ ండటంతో హీరోగా నిలబడే ప్రయత్నం మాత్రం చేస్తూనే ఉన్నాడు. అయితే నటుడిగా మాత్రం తన సినిమాలతో శిరీష్ మంచి మార్కులే వేయించుకున్నాడు.కొత్తజంట సినిమా అతనికి మంచి సక్సెస్ ఇచ్చింది. అలాగే పరశు రాం దర్శకత్వంలో వచ్చిన సినిమాతో కూడా సూపర్ హిట్ కొట్టాడు. ఇక రీసెంట్ గా గత ఏడాది ఊర్వశివో రాక్షశివో అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు.అయితే ఈ మూవీ బాగుందనే టాక్ వచ్చిన కూడా కలెక్షన్స్ పరంగా ఆశించిన స్థాయిలో థియేటర్స్ నుంచి రాలేదు. ఇక డిజిటల్ లో రిలీజ్ అయిన ఈ మూవీ మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుంది.ఇదిలా ఉంటే ఇప్పుడు అల్లు శిరీష్ తన హెూం బ్యానర్ గీతా ఆర్ట్స్ 2లో మరో కొత్త సినిమా చేయడానికి ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఓ కొత్త దర్శకుడితో ఈ సినిమా చేయనున్నట్లు సమాచారం. ఇక దీనికి సంబందించిన స్క్రిప్ట్ ఇప్పటికే ఫైనల్ అయ్యిందని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందనే మాట వినిపిస్తుంది. త్వరలో దీనికి సంబందించిన అప్డేట్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది.

## సూపర్ హిట్ మలయాళ మూవీ రీమేక్ లో నటించనున్న నాగార్జున ?



కింగ్ అక్కినేని నాగార్జున ఇటీవల ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కిన ది ఘోస్ట్ మూవీ ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చారు. బాక్సాఫీస్ దగ్గర ఆ మూవీ యావరేజ్ విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత రచయిత ప్రసన్న కుమార్ బెజావాడ దర్శకుడిగా మెగాఫోన్ పడుతున్న మూవీ చేయనున్నారు నాగార్జున. ఇప్పటికే ఈ మూవీ స్క్రిప్ట్ పై ప్రసన్న కుమార్ కసరత్తు చేస్తున్నారట.కాగా ఈ మూవీ ఇటీవల మలయాళం లో సూపర్ హిట్ కొట్టిన పెరింజు మరియుమ్ జోస్ మూవీకి అఫీషియల్ రీమేక్ అని తెలుస్తోంది. జోజు జార్జి హీరోగా తెరకెక్కిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీని మన తెలుగు నేటివిటీ కి తగ్గట్లుగా ప్రసన్న కుమార్ పలు మార్పులు చేర్పులు చేస్తున్నారట. అతి త్వరలో అధికారికంగా ప్రకటన రానున్న ఈ మూవీలో ఇద్దరు టాలీవుడ్ యువ హీరోలు నటిస్తారట. కాగా ఈ మూవీ గురించిన పూర్తి వివరాలు తెలియాలి అంటే మరికొన్నాళ్లు వరకు ఆగాల్సిందే అని తెలుస్తోంది.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ కి సిద్దమైన స్టార్ హీరోయిన్ లేటెస్ట్ మూవీ




తెలుగు సినిమా పరి శ్రమకి తొలిసారిగా నీమనసు నాకు తెలుసు మూవీ ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చారు త్రిష. ఆ తరువాత తన అందం, టాలెంట్ తో ఒక్కొక్కటిగా అవ కాశాలు అందుకున్న త్రిష, ఆపైన ఎన్నో సక్సెస్ లు సొంతం చేసుకుని ఇక్కడి ఆడియన్స్ నుండి కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకు న్నారు. అటు తమిళ్ లో కూడా త్రిష కి సూపర్ క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఇక ఇటీవల ఒకింత సెలక్టీవ్ గా సినిమాలు చేస్తూ కొనసాగుతున్నారు త్రిష.అయితే విషయం ఏమిటంటే, తాజాగా ఆమె ప్రధాన పాత్రలో నటించిన రాంగి మూవీ ఇటీవల రిలీజ్ అయి మంచి విజయం అందుకుంది. ఇక అటు నెట్ ఫ్లిక్స్ ఓటిటి లో సైతం ఆడియన్స్ ని ఆకట్టుకున్న ఈ మూవీ తమిళ వర్షన్ ఫిబ్రవరి 26 న సన్ టివి లో మధ్యాహ్నం 3 గం. లకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రసారం కానుంది. ఎం శరవణన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకి కథని ఏఆర్ మురుగదాస్ అందించగా దీనిని లైకా ప్రొడక్షన్స్ వారు ఎంతో గ్రాండ్ గా నిర్మించారు. మరి ఈ మూవీ టెలివిజన్ ఆడియన్స్ ని ఎంత మేర ఆకట్టుకుంటుందో చూడాలి.

## కొరటాల - పైడిపల్లికే ఎందుకిలా అవుతోంది?



కొందరికి కొన్ని కలిసి రావు. వరుస విజయాలతో దూసుకుపోవడం కుదరదు. దూసుకెళ్లినా కొందరికి బ్రేకులు వాటంతటవే పడిపోతుంటాయి. దేనినైనా టైమ్ డిసైడ్ చేస్తుంది. అందరూ వారెన్ బఫెట్ లు ఎలన్ మస్క్ లు టాటా బిర్లాలు అంబానీలు కాలేకపోయారంటే అది సృష్టి మర్మం అని విశ్లేషించాలి! దూసుకుపోదామంటే ప్రతిసారీ కుదరదు!టాలీవుడ్ లో ఓ ఇద్దరు అగ్ర దర్శకుల కెరీర్ జర్నీ చూస్తే.. ఆ ఇద్దరికీ ఇటీవల ఎందుకనో బ్రేకులు పడిపోతున్నాయి. ఒకరు వరుస విజయాలతో సర్రున దూసుకొచ్చిన దర్శకరచయిత కొరటాల కాగా.. మరొకరు రచయితల స్క్రిప్టులపై ఆధారపడే వంశీ పైడిపల్లి. ఆ ఇద్దరూ విరుద్ధ స్వభావం ఉన్న ప్రతిభావంతులు. దర్శకులుగా అగ్ర హీరోలతో పని చేసారు. విజయాల్ని అందుకున్నారు. తనకు తానుగా స్క్రిప్టు రాసుకునే సమర్థత దానిని విజువలైజ్ చేసే ఆధిపత్యం కొరటాలకు ఉంది. అందుకే అతడు అపజయమెరుగని వాడిగా ఇంతకాలం హవా సాగించాడు. ఆచార్య విషయం వదిలేస్తే కొరటాల అజేయుడే.ఇక ఆచార్యతో పరాజయం ఎందుకు వచ్చింది? అంటే.. అన్ని శకునాలు కలిసి రాలేదన్న ముచ్చట ఉండనే ఉంది. ఓవైపు కరోనా మహమ్మారీ పెద్ద అడ్డంకి కాగా.. ఈ సినిమా ప్రారంభోత్సవం మొదలు చిత్రీకరణ సమయంలో రకరకాల జాప్యాలు వగైరా చాలా డిస్టబెన్సెస్ ఉన్నాయి. కథానాయిక ఎంపిక పెద్ద హెడేక్ అయింది. స్క్రిప్టును రీడిజైన్ చేయడం అన్న వార్తలు కూడా వచ్చాయి. కారణం ఏదైనా కానీ కొరటాలకు డిలే తప్పలేదు. చాలా శ్రమించినా చివరిగా ఆశించిన విజయం దక్కలేదు. ఇంతకుముందు మిర్చితో బంపర్ హిట్టు కొట్టి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో మూవీ కోసం చాలా కాలం కొరటాల వేచి చూశారు. చరణ్ తో ప్రారంభోత్సవం చేసుకున్నాక ఆ సినిమా ఆగిపోయింది. ఆ తర్వాత మెగాస్టార్ కి అయినా బ్లాక్ బస్టర్ ఇవ్వాలనుకుని కొరటాల తడబడ్డారు. అసలు ఆచార్య సినిమా ప్రారంభానికి ముందే చాలా సమయం అతడు వేచి చూడాల్సి వచ్చింది. దానికి కారణాలు అనేకం. ఏది ఏమైనా అజేయంగా దూసుకెళుతున్న కొరటాలకు అలా బ్రేక్ పడిపోయింది.ఇప్పుడు ఎన్టీఆర్ సినిమా విషయంలో పదే పదే వాయిదాల ఫర్వం కొనసాగుతోంది. కొరటాల శివ తొలుత అనుకున్న స్క్రిప్టుకి ఆర్.ఆర్.ఆర్ అసాధారణ విజయంతో మారిన ఇమేజ్ దృష్ట్యా ఎన్టీఆర్ కోసం స్క్రిప్టు మార్చాల్సి వచ్చిందని.. కాన్వాసు పరంగా పాన్ ఇండియా రేంజుకు వెళ్లాల్సి వచ్చిందని కూడా కథనాలొచ్చాయి. కారణం ఏదైనా పదే పదే ఈ సినిమా ప్రారంభోత్సవం వాయిదాల పర్వంలో కొనసాగుతోంది. మొన్న అమిగోస్ ఈవెంట్లో ఫిబ్రవరి 24న కొరటాలతో సినిమాని ప్రారంభిస్తానని ఎన్టీఆర్ ప్రకటించినా అది ఇప్పుడు వాయిదా పడింది. ఆకస్మికంగా తన సోదరుడు నందమూరి తారకరత్న శివైక్యం కావడంతో ఎన్టీఆర్ 30 పూజా కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో మరోసారి ఈ మూవీ డిలే తప్పడం లేదు. కొరటాలకు మరోసారి ఊహించని ఆలస్యమిది. ఇక వంశీ పైడిపల్లి విషయానికి వస్తే.. కెరీర్ లో కేవలం అగ్ర హీరోలతో మాత్రమే సినిమాలు చేసిన వంశీ పైడిపల్లి ఇప్పటికే ఎన్టీఆర్ – మహేష్ – చరణ్ – బన్ని– నాగార్జున లాంటి హీరోలకు హిట్లిచ్చాడు. పైడిపల్లి తెరకెక్కించిన మహర్షి– బృందావనం– ఎవడు– ఊపిరి చిత్రాలు విజయం సాధించాయి. కానీ ఏం లాభం? సినిమా సినిమాకి మధ్య చాలా పెద్ద గ్యాప్ తీసుకుని పని చేసాడు. దశాబ్దన్నర కెరీర్ లో అతడు చేసిన సినిమాలు కేవలం ఆరు. 2007లో కెరీర్ ప్రారంభించి 2023 నాటికి కేవలం అరడజను సినిమాలు మాత్రమే తెరకెక్కించాడంటే 16 ఏళ్ల కెరీర్ లో సగటున రెండున్నరేళ్లకు ఒక సినిమా తీసాడు. మహేష్ – నాగార్జునలతో హిట్లు కొట్టాక కూడా రెండు మూడేళ్ల పాటు అతడు ఎదురు చూపులు చూసిన సన్నివేశం ఉంది. ముఖ్యంగా మహర్షి హిట్టు అని చెప్పుకున్నాకా మహేష్ కోసం చాలా వేచి చూసాడు. చివరికి ఆ ప్రాజెక్ట్ కుదరకపోవడంతో విజయ్ తో వారిసు సినిమా చేసాడు. మహేష్ కోసం ఆగాక ఆ తర్వాత దళపతి విజయ్ కోసం ఏడాది పైగానే వేచి చూడాల్సొచ్చింది. ఒక దర్శకుడి ప్రయాణంలో ఏదీ అంత ఈజీ కాదు! అని అర్థం చేసుకోవడానికి ఈ రెండు ఉదాహరణలు చాలు. సక్సెస్ అందుకుని కూడా చాలా వేచి చూసారు ఆ ఇద్దరూ. అగ్ర దర్శకులకు ఓపిక సహనం కూడా చాలా ఎక్కువ. అంతకుమించి కేవలం అగ్ర హీరోలతో మాత్రమే సినిమాలు చేయాలనే మొండి పట్టుదల అదనం. అసలు దర్శకుడు అవ్వడమే గొప్ప అనుకుంటే అగ్ర హీరోలతో సినిమాలు తీయడం మరెంతో గొప్ప. ఇప్పుడు కొరటాల తారక్ తో.. పైడిపల్లి మళ్లీ దళపతి విజయ్ తోనే సినిమాలు చేసేందుకు రెడీ అవుతున్నారు. కానీ టైమ్ గ్యాప్ లు తప్పడం లేదు.

## వినరో భాగ్యం విష్ణు కథ" టీమ్ సూపర్ ప్లాన్!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వినరో భాగ్యము విష్ణు కథ అన్ని చోట్లా థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతోంది. తొలిసారి దర్శకుడు మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కశ్మీరా పరదేశి కథానాయికగా నటించింది. ఎక్కువ మంది ప్రేక్షకులు వచ్చి ఈ చిత్రాన్ని ఆస్వాదించడానికి, టీమ్ తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ స్క్రీన్‌లలో 1 కొనండి 1 టిక్కెట్‌ను ఉచితంగా పొందండి అనే ఆఫర్‌తో ముందుకు వచ్చింది. వచ్చే బుధ, గురువారాల్లో చేసే బుకింగ్‌లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఈ క్రేజీ ప్లాన్ కి ప్రేక్షకులు థియేటర్ల కి క్యూ కట్టడం ఖాయం అని తెలుస్తోంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మించిన ఈ చిత్రంలో మురళీ శర్మ, ఎల్‌బి శ్రీరామ్, దేవి ప్రసాద్, ఆమని, ప్రవీణ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. చైతన్ భరద్వాజ్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారు.




## స్కాట్లాండ్ లో బడేమియా..చోటేమియా!



అక్షయ్ కుమార్..టైగర్ ష్రాఫ్ కథానాయకులుగా అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ 'బడేమియా చోటేమియా' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ ముంబై సహా పలు ప్రదేశాల్లో పూర్తిచేసారు. ఇందులో అక్షయ్..టైగర్ సహా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్న్ పై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. దీంతో ఒక దఫా షూటింగ్ పూర్తయింది.యాక్షన్ సన్నివేశాలు సినిమాలో ప్రధానంగా హైలైట్ చేస్తోన్న నేపథ్యంలో వాటి కోసం ప్రత్యేకంగా విదేశాల నుంచి స్టంట్ మాస్టర్లని రంగంలోకి దించి వాటిని పూర్తిచేసారు. పోరాట సన్నివేశాల కోసమే కోట్ల రూపాయలు వెచ్చించి ప్రత్యేక సెట్లు నిర్మించినట్లు ప్రచారం సాగింది.తాజాగా కొత్త షెడ్యూల్ ని స్కాంట్లాడ్ లో నిర్వహించడానికి రెడీ అవుతున్నారు. అక్కడ విదేశీ ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం.ఈ విషయాన్ని దర్శకుడు రివీల్ చేస్తూ అక్షయ్ కుమార్..టైగర్ ఉన్న కొత్త ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేసి అభిమానుల్లో జోష్ నింపారు. ఇక యాక్షన్ చిత్రాలు తెరకెక్కించడంలో అలీది ప్రత్యేకమైన శైలి. 'గూండే'..'టైగర్ జిందాహై'..' భారత్' లాంటి యాక్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. తాజాగా మరోసారి యాక్షన్ కంటెంట్ నే ఎంచుకుని బడేమియా చోటేమియాపై అంచనాలు భారీగా పెంచేసారు.ఇక బాలీవుడ్ లో యాక్షన్ చిత్రాలు హిట్ అయితే బాక్సాఫీస్ వసూళ్లతో షేక్ అవుతుంది. ఇటీవల రిలీజ్ అయిన 'పఠాన్' భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇదీ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్. కొన్నాళ్లుగా సక్సెస్ అందని ద్రాక్షలా మారిన షారుక్ కి 'పఠాన్' రూపంలో అన్ని బాధలు తొలగిపోయాయి.ప్రస్తుతం హృతిక్ రోషన్ కూడా యాక్షన్ కంటెంట్ పైనే పడ్డారు. 'వార్ –2' ని కూడా వీలైనంత వేగంగా ప్రారంభించాలని చూస్తున్నారు. మిస్టర్ పర్ పెక్ట నిస్ట అమీర్ ఖాన్ కూడా కొంత గ్యాప్ తర్వాత యాక్షన్ నేపథ్యం ఉన్న సినిమాతోనే ప్రేక్షకుల ముందుకు రావాలని సన్నాహాలు చేస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com